01ATP24_01ATP24.qxd 24-09-2024 PM 10:45 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 25 సెప్టెంబర్ 2024 పేజీలు : 04

త్వరలోనే రాయితీ డ్రిప్ పరికరాలు అందిస్తాం

-పొలవరం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలం
-మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

ఎడ్లబండి నడుపుకుంటూ వస్తున్న మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు

శ్రీసత్యసాయిజిల్లా, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త ప్రతినిధి: వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడంలో భాగంగా చంద్రన్న ప్రభుత్వం త్వరలోనే రాయితీ డ్రిప్ పరికరాలను అందించనుందని రాష్ట్ర చేనేత, బిసి సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ పేర్కొన్నారు. పుట్టపర్తి మండల పరిధిలోని నిడుమామిడి పంచాయతీలో మంగళవారం జిల్లా వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో మంత్రి సవితమ్మతో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలు పాల్గొన్నారు. అంతకు మునుపు పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా నిడుమామిడి గ్రామానికి విచ్చేసిన మంత్రి సవిత, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఎడ్లబండిని నడుపుకుంటు మంత్రి, ఎమ్మెల్యే, మాజీ మంత్రులు పొలానికి విచ్చేయడం ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, జగన్ పాలనలో వ్యవసాయాన్ని తుంగలో తొక్కారని, రైతులకు ఎలాంటి రాయితీ పరికరాలు అందించకుండా తీవ్ర నష్టం కల్పించారని మండిపడ్డారు. గతంలో టిడిపి అధికారంలో ఉండగా రైతులకు విరివిగా డ్రిప్ పరికరాలు అందించామని, అయితే 2019లో అధికారం చేపట్టిన జగన్ సర్కార్ తన స్వార్థ రాజకీయాల కోసం ఎపిఎంఐపి వ్యవస్థనే నిర్వీర్యం చేశారన్నారు. ఎమ్మెలే్య పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, రైతులకు వ్యవసాయం ఒక పండుగలా మార్చలన్న సంకల్పంతోనే పొలం బడి కార్యక్రమం నిర్వహిస్తున్నామని, వ్యవసాయాధికారులు వారంలో మూడురోజులు రైతుల పొలాల్లో ఉండాలన్నదే ప్రభుత్వ ఆశయమన్నారు. అతిత్వరలోనే రైతులకు పెట్టుబడి సాయం క్రింద ప్రతి యేడా రూ.20 వేలు అందిస్తామన్నారు. రైతులు తప్పనిసరిగా తమ పంటలకు ఈ క్రాప్ చేయించుకోవాలని తద్వారా పంట నష్టపోయేత బీమా, ఇన్‌పుట్‌సబ్సిడీ వచ్చే అవకాశం ఉందన్నారు. మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా రైతులు నూతన టెక్నాలజీని వినియోగించుకోవాలని, ముఖ్యంగా పంటమార్పిడి ద్వారా అధిక దిగుబడి పొందాలన్నారు. రాయలసీమ రైతాంగాన్ని హంద్రీనివా ఒక వరమని, కృష్ణజలాలను ఉమ్మడి అనంతపురం సత్యసాయి జిల్లాలకు తీసుకువచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. పోలవరం పూర్తయితే రాయలసీమ సస్యశ్యామలమౌతుందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడిఎ సుబ్బారావు, తహశీలా ్దర్ అనుపమ, వ్యవసాయాధికారి బ్రహ్మం, విజయ్‌కుమార్, నాగరాజు, సామకోటి ఆదినారాయణ, శ్రీరామ్‌నాయక్, నాగరాజు, శ్రీరామ్ రెడ్డి, స్థానిక ప్రజ ప్రతినిధులు, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు. అనంతరం నిడుమామిడిలో ఇటీవల మృతి చెందిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పరామర్శించి కొంత మేర ఆర్థిక సాయం అందించారు.

విజృంభిస్తున్న విషజ్వరాలు

నివాసాల మధ్య దర్శనమిస్తున్న మురికినీరు

- భయపెడుతున్న డెంగ్యూ!
- ప్రభుత్వాసుపత్రుల్లో నిర్ధారణ కిట్లు కొరత
- కర్నూల్, బెంగుళూరుకు ఎక్కువ కేసులు
- ఆర్థికంగా చితికిపోతున్న బాధితులు
- పట్టించుకోని అధికారయంత్రాంగం

నల్లమాడ సెప్టెంబర్ 24 ప్రభాతవార, జిల్లా వ్యాప్తంగా విషజ్వరాలు, సీజనల్ వ్యాదులు విజృంభిస్తున్నాయి. ఇప్పటికే ఆసుపత్రుల చుట్టు ప్రతిరోజు వందల సంఖ్యలో రోగులు తిరుగుతున్నారు. ప్రతి ఏటా చాలామంది డెంగ్యూ బారినపడి ముప్పతిప్పలు పడడం, మరికొంత మంది ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నా జిల్లాలోని ప్రభుత్వ వైద్య ఆరోగ్య శాఖ అధికారులు ప్రభుత్వ వైద్యశాలల్లోనే డెంగ్యూ చికిత్సలు చేస్తామని భరోసా కల్పించలేకపోతున్నారు. దీంతో డెంగ్యూసోకిన వారు జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆశ్రయించి ప్రాణాలను కోల్పోవడం కన్నా అప్పులు చేసి కర్నూల్, బెంగుళూరు తదితర పట్టణాలకు వెళ్లి చికిత్సలు చేయించుకోవడం మిన్న అంటూ చికిత్సల కోసం పట్టణాలకు వెళ్తున్న పరిస్థితి అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాలలో కొనసాగుతోంది. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా 80 ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు వాటి పరిధిలో 594 ఉప కేంద్రాలున్నాయి. ఆదే విధంగా 15 సామాజిక ఆరోగ్య కేంద్రాలు, ముఖ్యమంత్రి ఆరోగ్య కేంద్రాలు 19, ఏరియా ఆసుపత్రులు రెండున్నాయి. ఉమ్మడి జిల్లాల వ్యాప్తంగా ప్రభుత్వాసుపత్రులు ఉన్నాయని ఆరోగ్య శాఖ చేప్తున్నప్పటికీ రోగులు మాత్రం దినదినాభివృద్ధి చెందుతున్నారన్న విమర్శలున్నాయి. ఏరియా ఆసుపత్రుల్లో డెంగ్యూ నిర్ధారణ చేసే ఎలీసా పరీక్షలు జరుతుతున్నాయని నిర్ధారణ అనంతరం మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నామని వైద్యఆరోగ్య శాఖ అధికారులు చెప్తుతున్నారు. గత కొద్ది రోజులుగా వర్షాలు పడతుండడంతో వర్షపు నీరు గ్రామం బయటికి వెల్లాల్సి వుండగా గ్రామ మధ్యలోనే నీళ్ళు పేరుకుపోయి ఎక్కడికక్కడే మురికినీటిగుంతలుగా మారాయి. వీటి వల్ల దోమలు వృద్ధి చెంది గ్రామాల్లో జ్వరాల బారి పడుతుండడంతో ప్రభుత్వ, ప్రైవేట్ అసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. అక్కడ జ్వరాలు తగ్గకుండ పోతే ప్రైవేటు పెద్ద అసుపత్రులకు పంపుతున్నారు. ఇదే అదునుగా భావించిన ప్రైవేట్ వైద్యులు రక్త పరీక్షలంటూ పేదల నుంచి వేలకు వేల రూపాయాలు దండుకుంటున్నారు. ఏ ప్రాంతంలోనైనా మలేరియా,డెంగ్యూ జ్వరాలతో మృత్యువాత పడితే తప్ప వైద్య ఆరోగ్య శాఖ స్పందించని పరిస్థితి జిల్లాలో ఉందన్న విమర్శలు లేకపోలేదు. గ్రామాల్లో ప్రజలు అనారోగ్యానికి గురయ్యే విషయాన్ని ముందస్తుగా గుర్తించాల్సిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యసిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే ముందస్తు చర్యలు ఉండడటం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఆరోగ్య శాఖ అధికారులు ఇంటి పరిశరాలు అపరిశుభ్రత వల్ల ప్రజలకు కలిగే నష్టాలు, ఇబ్బలను పె ్ అధికారులకు తెలియజేసిన పాపాన పోలేదు. అనారోగ్యంతో గ్రామాల్లో ఎవరన్నా మృత్యువాత పడితే తప్ప ఆరోగ్య శాఖ అధికారుల ఆ గుంతలపై తూ.తూ మంత్రంగా లార్వ నివారణ మందులు చల్లుతారే తప్ప గుంతలను పూర్తిగా మూసి వేయించే పరిష్కారం ఏ ఒక్క అధికారికి, ప్రజాప్రతినిధులకు రాలేదు. గత కొద్ది రోజల నుంచి జిల్లా వ్యాప్తంగా వర్షాలు కురుస్తుండడంతోపరిశరాలు అపరిశుభ్రత వల్ల చుట్టు వున్న ఇల్లలో అనునిత్యం ఎవరో ఒకరు వ్యాధుల భారిన పడివుంటామని భాధితులు గోడు వెల్లగోసుకుంటున్నారు. దీంతో అక్కడ దోమలు వృద్ధిచెంది వ్యాదులు కూడ ప్రభలుతున్నాయి. తీవ్ర దుర్గందతో ప్రజలు జీవన విధానానికి అసౌకర్యం కల్పిస్తున్నాయి. దీంతో గ్రామాల్లో పారిశుద్ధ్యం పడకేయడంతో అపరిశుభ్రత నెలకొని వ్యాదులు ముదురుతున్న సంబంధిత శాఖల అధికారులు స్పందిచక పోవడం దారుణమని ప్రజలు వాపోతున్నారు. విషజ్వరాలు, సీజనల్‌వ్యాధులు, డెంగీజ్వరాల భారినపడి చాలామంది ఆసుపత్రుల పాలయ్యారు. ఇంత జరుగుతున్న వైద్యఆరోగ్యశాఖ నిమ్మకునీరెక్కినట్లు వ్యవహరిస్తోందని ఆరోపణలు వినుపిస్తున్నాయి. పత్రికల్లో వార్తలు ప్రచురించినప్పుడు మాత్రం హడావిడిగా గ్రామాల్లోకి వెళ్లి రక్తనమూనాలు సేకరించి తూతూమంత్రంగా వైద్యచికిత్సలు అందిస్తున్నారే తప్ప శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమౌతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. ఇప్పటికైన ఆరోగ్యశాఖ, అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఈ అపరిశుభ్రమైన గుంతలను పర్యవేక్షించి శాశ్వతమైన చర్యలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

క్రీడాకారులను ప్రోత్సహిస్తే దేశానికే తలమానికంగా నిలుస్తారు

- హాకీ క్రీడాకారులకు గ్రీన్‌కో వితరణగా అందించిన క్రీడాసామగ్రి పంపిణీ - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

హాకీ క్రీడాకారులకు క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సురేంద్రబాబు

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త కళ్యాణదుర్గం నియోజకవర్గంలో ఎంతో మంది నైపుణ్యమున్న క్రీడాకారులు ఉన్నారని, వారిలో నిగూఢంగా దాగిఉన్న క్రీడా స్ఫూర్తిని ప్రోత్సహించి వెలికితీస్తే మంచి క్రీడాకారులను తయారు చేయవచ్చని, క్రీడాకారులను ప్రోత్సహిస్తే దేశ ప్రతిష్టను ప్రపంచదేశాల్లో ఇనుడింపచేసి, దేశ కీర్తిని చాటిచెప్పేవారు క్రీడాకారులేనని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. మంగళవారం పట్టణంలోని కరణం చిక్కప్ప ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో గ్రీన్ కో కంపనీ అధ్వర్యంలో పాఠశాల క్రీడాకారులకు హాకీ క్రీడాపరికరాల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే సురేంద్రబాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర ్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అయన పాల్గొని ప్రసంగిస్తూ ఇటీవల యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించి నైపుణ్యాలకు మెరుగులు దిద్దేందుకు ఐపిఎస్ తరహాలో కళ్యాణదుర్గం ప్రిమియర్ లీగ్(కెపిఎల్)ఫ్లడ్ లైట్ కాంతులలో నిర్వహించిన క్రికెట్ పోటీలు జిల్లాస్థాయిలో క్రీడాకారులకు స్ఫూర్తినిచ్చాయన్నారు. ఈ సందర్భంగా క్రీడా మైదానంలో బాలికలకు టాయిలెట్లు, తాగునీటి సౌకర్యాం కల్పించాలని క్రీడాకారులు విజ్ఞప్తి చేయగా, గ్రీన్ కో యాజమాన్యంతో చర్చించి చర్యలు తీసుకుంటామని అ కంపనీ అధికారులు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, క్రీడాకారులు, వ్యాయామోపాధ్యాయబృందం గ్రీన్ కో కంపనీ అధికారులు పాల్గొన్నారు.

రథానికి నిప్పు పెట్టిన వారు ఎంతటి వారైనా చర్యలు తప్పవు

- త్వరగా చేదించాలని సీఎం ఆదేశాలు....- జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్.

సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ మరియు ఎస్పిలు

కణేకల్లు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: రామాలయంలోని రథానికి సోమవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు నిప్పు పెట్టిన సంఘటన కణేకల్లు మండలంలోని హనకనహాళ్ గ్రామంలో చోటు చేసుకుంది. మంగళవారం స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం చేరవేయడంతో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్.వి, జిల్లా ఎస్పీ జగదీష్ సంఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాగ్స్ స్కాడ్‌ను రప్పించి అంతకుళను గుర్తించే పనిలో పోలీసులు నిమగ్నమయ్యారు. అనంతరం జిల్లా కలెక్టర్, ఎస్పీలు మాట్లాడుతూ సోమవారం రాత్రి దుండగులు తాళం పగలగొట్టి కర్ర సహాయంతో నిప్పుపెట్టినట్లు నిర్ధారించినట్లు తెలిపారు. సోమవారం రాత్రి దేవాలయం పరిసర ప్రాంతాలలో ఎవరెవరు ఉన్నారు. సెల్‌ఫోన్ సంభాషణ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఒకే సామాజిక వర్గంలోని రెండు గ్రూపుల మధ్య వివాదాలే ఈ సంఘటనకు కారణాలు అయ్యుండొచ్చునని అనుమానాలు వ్యక్తపరించారు. రప్పించిన డాగ్స్ సంఘటన స్థలాన్ని తిరిగి కొందరి ఇంట్లోకి వెళ్లినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు త్వరగా ఈ సంఘటన చేదించాలని ఎంతటి వారైనా ఉపేక్షించరాదని ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. విలన్ త్వరగా దర్యాప్తు పూర్తి చేసి నివేదికను రాష్ట్ర ముఖ్యమంత్రికి అందజేస్తామన్నారు.



అగ్నికి ఆహుతైన రథం

రాష్ట్ర నామినేటెడ్ పోస్టుల్లో అనంతకు ప్రాధాన్యత ఏదీ..

దీపక్‌రెడ్డి

గోనుకుంట్ల విజయ్‌కుమార్

- నిరాశలో తెలుగు తమ్ముళ్లు..
- రాష్ట్ర నామినేటెడ్ పోస్టును దక్కించుకున్న దీపక్‌రెడ్డి
- కార్పోరేషన్ మెంబర్‌గా గోనుకుంట్ల విజయ్‌కుమార్

అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో రాష్ట్రంలో అధికర తెలుగుదేశం ప్రభుత్వం మంగళవారం ప్రకటించిన 20 రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టుల్లో ఉమ్మడి అనంతపురం జిల్లాకు పెద్దగా ప్రాధాన్యత కలగలేదు. ప్రభుత్వ నిర్ణయంతో తెలుగు తమ్ముళ్లు తీవ్ర నిరాశకు గురయ్యారు. రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టులు చేజిక్కించుకోవాలని ఆశపడ్డ ఎందరో నాయకులకు అవకాశం దక్కలేదు. పార్టీ కోసం పని చేసిన వారికి ఎక్కువ నామినేటెడ్ పోస్టులు దక్కుతాయని ఆశించిన పలువురు తెలుగు తమ్ముళ్లకు నిరాశె ఎదురైంది. యువనేత లోకేష్‌బాబుతో సన్నిహితంగా ఉంటూ వచ్చిన దీపక్‌రెడ్డికి అనంతపురంజిల్లా రాయదుర్గం కోటాలో రాష్ట్రస్థాయి నామినేటెడ్ పోస్టురావడం విశేషం. సొసైటీ ఫర్‌ఎంప్లాయిమెంట్ జనరేషన్ ఎంటర్‌టైన్‌మెంట్ డెవలప్‌మెంట్ ఇన్ ఆంధ్రప్రదేశ్ అనే సంస్థకు అధ్యక్షునిగా దీపక్‌రెడ్డిని రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. టిడిపి నేత తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసి ప్రభాకర్‌రెడ్డి అల్లుడైన దీపక్‌రెడ్డి టిడిపి రాష్ట్రస్థాయి రాజకీయాల్లో ఉంటూ వచ్చారు. ముఖ్యంగా రాష్ట్ర మంత్రి లోకేష్‌బాబుకు సన్నిహితంగా ఉంటూ పార్టీ రాష్ట్రస్థాయి కార్యక్రమాలను తనదైన శైలిలో నిర్వహిస్తూ వచ్చాడు. ప్రస్తుతం దీపక్‌రెడ్డికి నామినేటెడ్ పోస్టు రావడం తెలుగుదేశం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. 2012లో రాయదుర్గం నియోజకవర్గపు ఉప ఎన్నికల్లో వైసీపీ తరుపున కాపు రామచంద్రారెడ్డి, కాంగ్రెస్ తరుపున పాటిల్ వేణుగోపాలరెడ్డిలు పోటీలు చేయగా ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ తరుపున దీపక్‌రెడ్డి పోటీ చేసి ఓడిపోయారు. ఆ ఉప ఎన్నికల్లో వైసీపీ తరుపున కాపు రామచంద్రారెడ్డి మళ్లీ విజయం సాధించిన విషయం తెలిసిందే. ఆ తర్వాత తెలుగుదేశం ప్రభుత్వంలో 2017లో దీపక్‌రెడ్డిని ఎమ్మెల్సీ చేశారు. గత ఎన్నికల్లో రాయదుర్గం టికెట్‌ను ఆశించారు. ఏది ఏమైనా ప్రస్తుతం దీపక్‌రెడ్డికి రాష్ట్ర స్థాయి నామినేటెడ్ పోస్టు ఇవ్వడం విశేషం. ఈ నేపథ్యంలో పలువురు జిల్లాస్థాయి నాయకులు వివిధ నియోజకవర్గాల్లో టికెట్లు రానినేతలకు నామినేటెడ్ పోస్టులు రాకపోవడం విమర్శలకు తావిస్తోంది. రాబోయే కాలంలో రాష్ట్రస్థాయి, జిల్లా స్థాయి నామినేటెడ్ పోస్టులైనా ఇస్తారా అని తెలుగుదేశం నాయకులు నిరుత్సాహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా ఎపి అర్బన్ ఫైనాన్స్ ఇన్‌ఫ్రా స్ట్రక్చర్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు చైర్మన్‌తోపాటు 13 మంది సభ్యులను నియమించారు. 13 మందిలో ఒక సభ్యునిగా ధర్మవరం టిడిపి నేత గోనుకుంట్ల విజయ్‌కుమార్‌ను నియమించారు. గతంలో ధర్మవరం స్థానం నుంచి టిడిపి అభ్యర్థిగా విజయ్‌కుమార్ పోటీ చేశారు. విజయ్‌కుమార్ తల్లి జయమ్మ, ధర్మవరం ఎమ్మెల్యేగా పని చేసింది. విజయ్‌కుమార్‌కు కేవలం ఓ కార్పోరేషన్ మెంబర్‌కు నియమించడం పట్ల ధర్మవరం ప్రాంతానికి చెందిన టిడిపి కార్యకర్తలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ఎపి పద్మశాలి, వెల్ఫేర్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు చైర్మన్‌తోపాటు 15 మంది మెంబర్స్‌ను నియమించారు. అందులో రాయదుర్గం ప్రాంతానికి చెందిన పి.పురుషోత్తంను కమిటీ మెంబర్‌గా నియమించారు. ఏపి స్టేట్ సీడ్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు మెంబర్‌గా ధర్మవరం ప్రాంతానికి చెందిన కమటం కాటమయ్యను నియమించారు. ఏపి టూరిజండెవలప్‌మెంట్ కార్పోరేషన్, ఏపి మార్క్‌ఫెడ్ తదితర కార్పోరేషన్లకు కమిటీ మెంబర్లను నియమించినా అనంతపురంలో ఎవరికీ అవకాశం దక్కలేదు.

డబుల్ ఇంజన్ సర్కార్‌తో..వందకే అభివందనం

సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ

గోరంట్ల, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా మంగళవారం గోరంట్ల మండలం మండలంలోని యర్రయ్యగారిపల్లి గ్రామంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర బిసి సంక్షేమశాఖామంత్రి సవితమ్మ పాల్గొని వంద రోజుల్లో చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఇందులో భాగంగా కమ్మవారిపల్లి పంచాయతీలోని పల్లి గ్రామానికి మంత్రి చేరుకోగానే స్థానిక నాయకులు, మాజీ సర్పంచు సుధాకర్‌రెడ్డి, పచ్చా అశోక్, నరేంద్రరాయల్, మాజీ డీలర్ శేఖర్, వెంకటేష్, సోమశేఖర్, బాలకృష్ణ, తదితరులు ఆమెకు ఘనస్వాగతం పలికారు. యర్రయ్యగారిపల్లి నుండి మేరెడ్డిపల్లి వరకు 1.14 కోట్లతో బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ యర్రయ్యగారిపల్లిలో 14 లక్షల రూపాయల నిధులతో ఎంపిపి స్కూల్ భవనం, ప్రహరీవాల్ నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. అదేవిధంగా గ్రామంలో 8 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశామన్నారు. కూటమి ప్రభుత్వం అర్హులైన పేదలకు అన్ని పథకాలను అందిస్తోందన్నారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామన్నారు. అర్హులకు కొత్త ఫించన్ల మంజూరు గురించి త్వరలో ప్రభుత్వం ప్రకటించడం జరుగుతుందన్నారు. అదేవిధంగా మండలంలోని బూడిదగడ్డపల్లిలో మంత్రి పర్యటించి 7 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అలాగే మండలంలోని పాపిరెడ్డిపల్లి గ్రామంలో ఎంపిడిఒ రఘునాథగుప్తా ఆధ్వర్యంలో నిర్వహించిన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి సవితమ్మతో పాటు హిందూపురం ఎంపి బికె పార్థసారథి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేకంగా తెప్పించిన గజమాలను క్రేన్ సాయంతో వారిని ఘనంగా సన్మానించారు. గ్రామంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో సూపర్‌వైజర్ రజిత నేతృత్వంలో నిర్వహించిన సామూహిక శ్రీమంతాల కార్యక్రమం, పౌష్టికాహారం ఎగ్జిబిషన్ సందర్శించి శ్రీమంతం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇందులో భాగంగా పొలంనపిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపి పార్థసారథి మాట్లాడుతూ ప్రజల మద్దతుతో టిడిపి శ్రేణులు కష్టపడి పార్టీని తమను గెలిపించారని వారికి ఎప్పుడూ అండగా వుంటామని హామీ ఇచ్చారు. పార్టీ కార్యకర్తల శ్రేయస్సు ముఖ్యమని గ్రామాల్లో ఇంటి నిర్మాణాల కోసం ఇసుక కొరత వుందని రవాణా చేస్తే పోలీసులు కేసులు పెడుతున్నారని ఎంపి దృష్టికి తీసుకరావడంతో స్పందించి నదీ పరివాహక ప్రాంతాల్లో తప్పా ప్రజలు గానీ, పార్టీ శ్రేణులు గానీ ఎక్కడైనా రవాణా చేసుకోవచ్చని పోలీసులు, అధికారులు ప్రజలను ఇబ్బంది పెట్టవద్దని ఇది చంద్రబాబునాయుడు ఇచ్చిన ఆదేశాలను ఆయన గుర్తు చేశారు. హామీల్లో భాగంగా గోరంట్ల మండలంలోని చెరువులు నింపేందుకు కాలువలను తవ్వే ప్రక్రియ ప్రారంభిస్తామని ఇచ్చిన హామీ నిలబెట్టుకుంటామని ఆయన అన్నారు. అనంతరం మంత్రి సవితమ్మ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జగన్‌మోహన్‌రెడ్డి అరాచక పాలన చేశాడని సమాజంలో అన్ని వ్యవస్థలు చిన్నాభిన్నం చేశాడన్నారు. ప్రపంచ వ్యాప్తంగా హిందువులు అతి పవిత్రంగా భావించే తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి ప్రసాదాన్ని సైతం కలుషితం చేసిన పాపాత్ముడంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పెనుకొండ నియోజకవర్గం అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రితో చర్చించామని అత్యధిక నిధులు మంజూరుకు కృషి చేస్తామని ఇప్పటికే ఆశాజనకమైన నిధులు మంజూరయ్యాయని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి అశ్వర్థరెడ్డి, జిల్లా కార్యదర్శి కొత్తపల్లి నరసింహులు, నీలకంఠారెడ్డి, బాచన్నపల్లి బాలకృష్ణ, మాజీ సర్పంచు నరేష్, నీడిమామిడప్ప, ఉత్తమరెడ్డి, బెల్లాలచెరువు చంద్ర, ఉమాశంకర్, బూదిలి పంచాయతీ నాయకులు బ్రహ్మచారి, బాలాజీ, ఆదినారాయణ, భూపాల్‌రెడ్డి, నటరాజ్, విక్రమ్, నీలకంఠరెడ్డి, గిరిధర్‌గౌడ్, జనసేన మండల అధ్యక్షులు సంతోష్, వెంకటాచలం, మనోహర్ హరి, సర్పంచు నరసింహమూర్తి, చంద్రప్ప, నాగమణి, రాగిమాకులపల్లి గంగాధర్‌రెడ్డి, జయరం, మెడికల్‌స్టోర్ శ్రీనివాసులు, పసుపులేటి శ్రీనివాసులు, మాజీ వైస్‌ఎంపిపి చింతా భాస్కర్‌రెడ్డి, కన్నారెడ్డి, ఉమర్‌ఖాన్, గాజులవాండ్లపల్లి వేణుగోపాల్, కమ్మలవాండ్లపల్లి శ్రీనివాసులు, కిషోర్‌రాయల్, గుంటిపల్లి ఈశ్వరయ్య, లక్ష్మినారాయణరెడ్డి, మారెడ్డిపల్లి నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

అనర్హులను ఏరివేస్తాం.. అర్హులందరికీ పింఛన్లు ఇస్తాం

మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే పరిటాల సునీత
- పలు గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ
- గ్రీన్ కో సహకారంతో వాటర్‌ప్లాంట్ ప్రారంభం
- ప్రజలతో అధికారులు బాధ్యతాయుతంగా ఉండాలన్న సునీత

అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రభావార్త బ్యూరో వైసీపీ హయాంలో అర్హులకు పింఛన్లు ఇవ్వకుండా.. అనర్హులకుపెద్ద ఎత్తున ఇచ్చారని, అలాంటి వాటిని ఏరివేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గం, ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో ఆమె ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా మండలంలోని గ్రామాలలో సిసి రోడ్ల అభివృద్ధి కోసం.. రూ.2.60 కోట్లుమంజూరు క ఆగా.. వాటికి సంబంధించిన పనులను ఆమె ప్రారంభించారు. ముట్టాల గ్రామంలో 30 లక్షలతో, పాపంపల్లి గ్రామంలో 20 లక్షలతో, ఆత్మకూరు పంచాయితీలో 96 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. గొరిదిండ్ల గ్రామంలో గ్రీన్ కో ఎనర్జి కంపెనీ వారి సహకారంతో 10 లక్షలతో ఏర్పాటు చేసిన శుద్ధజల తాగునీటి కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. గ్రామానికి చెందిన టిడిపి నాయకులు సందీప్ 20 లీటర్ల వాటర్ క్యాన్లను గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఆత్మకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మినీ సైన్స్ ల్యాబ్‌ను ప్రారంభించారు. సైన్స్ ల్యాబ్‌లో ఏర్పాటు చేసిన వాటిని సునీత పరిశీలించి, విద్యార్థులకు ఏ రంగంలో ఏ అంశంపై ఆసక్తి ఉందో అందుకు తగిన విధంగా ప్రోత్సహించాలని ఆమె సూచించారు. మరోవైపు గ్రీన్ కంపెనీ వారిని ముట్టాల, పాపంపల్లి, కుర్లపల్లి, పి.యాలేరు గ్రామాలతోపాటు, కొన్ని గ్రామాలకు కూడా వాటర్‌ప్లాంట్స్ ఏర్పాటు చేయానలి స్థానికులు కోరగా క ంపెనీ ప్రతినిధులు వెంటనే అంగీకరించారు. ఈ సందర్భంగా పరిటాల సునీత మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు రగామాల్లో కనిపిస్తున్నాయన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. ముఖ్యంగా పింఛన్ల పెంపుపై లబ్దిదారుల్లో హర్షం వ్యక్తమవుతోందన్నారు. మెగ

కళ్యాణదుర్గం మొట్టమొదటి ఎమ్మెల్యే టిసి మారెప్ప కుటుంబ సభ్యులను పలకరించిన ఎమ్మెల్యే

- టిసి మారెప్ప కుమారుడికి రూ.లక్ష ఆర్థిక సాయం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం వెంట్ల వెంటనే టి సి మారెప్ప కుటుంబ సభ్యులు టిసి సురేష్‌ను ఎమ్మెల్యే అమిలినేని పలకరించారు. కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఒక మాజీ ఎమ్మెల్యే కుమారుడు కుటుంబ పోషణ కోసం తిమ్మాపురం నుంచి కంబదూరు పలు ప్రాంతాలకు ఆటో నడుపుతున్నానని ఆయన తెలియజేశారు. దీంతో ఎమ్మెల్యే చలించిపోయి మీ కుటుంబానికి అండగా ఉంటామని, ఏ సమస్యలు వచ్చినా తనను సంప్రదించాలని కోరారు. అనంతరం టిసి మారెప్ప కుమారుడు సురేష్‌కు రూ.లక్ష ఆర్థిక సాయం చేశారు. దీంతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు, మేధావులు, రాజకీయ నాయకులు, విద్యావేత్తలు ప్రశంసలు కురిపిస్తున్నారు.

కేజీబీవీలో సమస్యల పరిష్కారంకు కృషి చేస్తాం

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

కేజీబివి పాఠశాల భవనాల నిర్మాణంను పరిశీలిస్తున్న దృశ్యం...

కేజీబీవీలో పాఠశాలలోని సమస్యల నుపరిష్కరించి విద్యార్థినులకు సౌకర్యాలు కల్పనకు కృషి చేస్తామని జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు నాగల్లి రాజు, మాజీ ఎంపిపి ఎన్.పుష్పావతి తెలిపారు. మంగళవారం డి.హీరేహాళ్ మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలను వారు సందర్శించి ఎస్ఓ శిల్పతో కలిసి పాఠశాలలో నిర్మాణంలో ఉన్న భవనాలను పరిశీలించారు. పాఠశాలలోని సమస్యలను ఎస్ఓ ద్వారా తెలుసుకుని వాటి పరిష్కారంకు తమ ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు దృష్టికి తీసుకెళ్లి విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని వారు ఈ సందర్భంగా చెప్పారు. నిర్మాణంలో ఆగిన పాఠశాల గదుల పూర్తికి సహకరిస్తామని విద్యార్థినుల చదువుకు ఎలాంటి ఆటంకాలు కలగకుండా సమస్యల పరిష్కరించి సౌకర్యాలు కల్పిస్తామని వారు తెలిపారు.

పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన ఏఓ సరిత

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త,

పొలం పిలుస్తుంది కార్యక్రమం

మండల కేంద్రంలోని బ్రహ్మసముద్రం, భైరసముద్రం గ్రామాలలో మంగళవారం ఏఓ సరిత,అగ్రికల్చర్ అసిస్టెంట్ నాగేంద్రతో కలిసి రైతుల పొలాలలోకివెళ్ళి పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా రైతులు పంటలపై అవగాహన వాటి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వ్యవసాయంలో రైతులు అధునిక యంత్రాలు వాటివినితీరు అధునిక పద్ధతితో రైతులు వ్యవసాయం చేస్తే లాభసాటిగా రైతులు లాభాలను ఎలాపొందాలో రైతులకు వివరించారు.

కోనాపురం,భైరసముద్రం,కోడిపల్లిలో ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమం

బ్రహ్మసముద్రం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త,

కోనాపురం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం దృశ్యం

మండలంలోని కోనాపురంలో సర్పంచ్ మల్లేల వనిత అధ్వర్యంలో తెదేపా కార్యకర్తలు ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమంను ఇంటింటికి తిరిగి పోస్టర్‌లను అతికించి ప్రజలనుండి ప్రభుత్వంపట్ల వున్న మంచి పేరును అడిగి తెలుసుకొన్నారు. అనంతరం స్వచ్ఛతహి సేవా కార్యక్రమం ర్యాలీ నిర్వహించిన అనంతరం గ్రామాలలో బ్లీచింగ్ చల్లారు.మండంలోని భైరసముద్రం గ్రామంలో తెదేపానాయకులతో కలిసి ఈఓపిఆర్‌డి వెంకటనాయుడు, సచివాలయ సిబ్బంది ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమంను ఇంటింటికి తిరిగి పోస్టర్‌లను అతికించి ప్రజలనుండి ప్రభుత్వంపట్లవున్న మంచిపేరును అడిగి తెలుసుకొన్నారు.మండంలోని పడమటి కోడిపల్లిలో తెదేపా నాయకులు సచివాలయ సిబ్బందితో కలిసి ఇదిమంచి ప్రభుత్వం కార్యక్రమంను ఇంటింటికి తిరిగి పోస్టర్‌లను అతికించి ప్రజలనుండి ప్రభుత్వంపట్లవున్న మంచిపేరును అడిగి తెలుసుకొని ప్రజలకు అవసరమైన సేవలు చేయడానికి తెదేపా ప్రభుత్వం చిత్తశుద్ధితో వుందని ప్రజలకు తెలియజేశారు.

పడమటి కోడిపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం దృశ్యం

కంబదూరు మండలంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

కంబదూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

వ్యవసాయాన్ని లాభసాటి చేయాలని ఎన్డీయే ప్రభుత్వం పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారంచుట్టింది. కంబదూరు మండల పరిధిలోని కురాకులపల్లి, చెన్నంపల్లి గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని మండల స్పెషల్ ఆఫీసర్ మద్దిలేటి ఏఓ జాఫర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వ్యవసాయ అనుబంధ రంగాలు పురుగుల మందు యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో వరి వేరుశనగ పంటలను పరిశీలించిన అధికారులు వ్యవసాయశాఖ ద్వారా మనం పథకాలు, ప్రకృతి వ్యవసాయం గురించి రైతులకు వివరించారు. కార్యక్రమంలో సెరికల్చర్ అధికారులు కూరాకులపల్లి మ ఆజీ సర్పంచు వెంకటేశులు, జయప్రకాష్, కృష్ణమూర్తి రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

2023ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించాలి...

- అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం రూ.20వేలు వెంటనే ఇవ్వాలి..
- నేడు జరిగే కలెక్టరేట్ ధర్నాలో రైతు అందరూ పాల్గొనండి.... ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున

డి.హీరేహాళ్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

విలేఖర్లతో మాట్లాడుతున్న ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున

రైతులకు పంట పెట్టుబడి సాయం రూ.20వేలు ఇస్తామని తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో హామీ ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి రైతులు, కౌలు రైతులు పెద్దఎత్తున మద్దతు ఇవ్వడంతో భారీ మెజార్టీతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చారని, రైతులకు ఇచ్చిన హామీలను అమలుచేసి కష్టాల నుండి రైతాంగాన్ని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా కమిటి సభ్యులు ఎం.మల్లికార్జున డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక మండల కేంద్రంలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ జిల్లాలో గత సంవత్సరం 2023ఖరీఫ్, రబీలో తీవ్రమైన కరువు పరిస్థితులు ఏర్పడ్డాయని, సకాలంలో వర్షాలు రాక అతివృష్టి, అనావృష్టి వల్ల సాగుచేసిన వేరుశెనగ, పప్పుశెనగ, మిరప, పత్తి, ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు, మినుములు, పెసలు, ఆలసందులు, సోయాబీన్, ఉద్దులు, ఉలవలు, తెల్ల కుసుమ పండ్ల తోటలు ఇతర అనేక పంటలు పూర్తిగా నష్టపోయ్యాన్నారన్నారు. మిరపపంటకు చివర్లో నీరుఅందక తీవ్రంగా నష్టపోవడం జరిగిందని, పెట్టినపెట్టుబడులు కూడా రాకపోవడంతో చేసినఅప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాలుఉన్నారన్నారు. 2023ఖరీఫ్‌లో 28మండలాలను, రబీలో 14మండలాలను కరువు మండలాలుగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు ప్రకటించాయని, కేంద్ర కరువుబృందాలు జిల్లాలో పర్యటించినా కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరగలేదన్నారు. రైతులను ఆదుకోవడానికి 2023ఖరీఫ్, రబీ ఇన్సూరెన్స్ ప్రకటించి రైతుల ఖాతాలకు జమ చేసి రైతులను ఆదుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై మూడునెలలు గడిచిపోయిందని, వ్యవసాయానికి పెట్టుబడులకొరకు బ్యాంకులు, ఇతర ప్రైవేటు వడ్డీవ్యాపారస్తులచుట్టూ రైతులు,కౌలు రైతులు తిరగాల్సి వస్తుందని, ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ రూ.20వేలు పెట్టుబడి సాయం రైతులకు ఎంతోకొంత ఉపయోగపడుతుందని, తక్షణమే పెట్టుబడి సాయం రూ.20వేలు రైతుల ఖాతాల్లో జమ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రైతుల మెడకు ఉరితాడులాంటి జిఓ నెంబర్ 25ను వెంటనే రద్దు చేయాలని, వ్యవసాయానికి ఉచిత విద్యుత్ కొనసాగించాలన్నారు. కొంతమంది రైతులను భయపెట్టి వ్యవసాయ పంపెసెట్లకు మీటర్లు బిగించే విధానాన్ని తక్షణం ఆపాలని సెప్టెంబర్ 25బుధవారం కలెక్టర్ కార్యాయం ముందు జరిగే ధర్నాలో రైతులందరూ పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

సీర్పి గ్రామంలో పొలం పిలుస్తోంది

బెలుగుప్ప, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

సూచనలు ఇస్తున్న మండల వ్యవసాయ అధికారి

మండల పరిధి లో సీర్పి గ్రామం లో పొలం పిలు స్తోంది అనే కార్యక్రమానికి ఆ గ్రామా నికి చెందిన సర్పం చు లలితమ్మ, వ్యవసాయ అధి కారి పృత్యుసాగర్ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వివిధ వ్యవసాయ సంబంధించిన అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి పృత్యుసాగర్ మాట్లాడుతూ.. మీరు వేసిన పంటలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి వివరించారు. అందులో భాగంగా పశువైద్యాధికారి రమేష్, పశువులకు గొర్రెలకు టీకాలు వేశామని దానికి సంబంధించిన వ్యాధులు వస్తే మాకు తెలియపర్చాలని వారికి ఫోన్ నెంబర్ తెలియజేశారు. అనంతరం వ్యవసాయ అధికారి ఈ పంటలపై అధిక దిగుబడులు వచ్చే విధంగా సేంద్రీయ ఎరువులను వాడాలని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో సునీల్, జయరాములు, గ్రామ వ్యవసాయ అధికారి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమ పాలనకు వంద రోజులు

కళ్యాణదుర్గం రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:

ఇది మంచి ప్రభుత్వ కార్యక్రమంలో స్టిక్కర్లు అందజేస్తున్న ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ నాయకులు

తెలుగుదేశం పార్టీ మరియు జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వంద రోజులు పూర్తి చేసుకున్న సంద ర్భంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గోళ్ల పంచాయితీ సిభావి గ్రామంలో సర్పంచ్ కవిత బొజ్జన్న అధ్యక్షతన ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గత ప్రభుత్వనికి ఈ కూటమి ప్రభుత్వానికి ఉన్నతేడా గురించి ప్రజలకు వివరించారు. ఈ వంద రోజుల్లో గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేసిన అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేశులు, రమేష్ బాబు, బొజ్జన్న, సిభావి రామ్మోహన్, మండల వ్యవసాయ అధికారులు, సచివాలయ అధికారులు, సిబ్బంది, గ్రామ కమిటి అధ్యక్షులు ఓబులప్ప, మాజీ స్కూల్ కమిటి ఛైర్మెన్ వన్నూరుస్వామి, పరశురాముడు, నారాయణస్వామి, మారుతి, పాత చెరువు వన్నూరుస్వామి, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గర్భవతుల సౌకర్యార్థం రైలింగ్ ఏర్పాటు

గుత్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

దాతను సత్కరిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వైద్యపరీక్షల నిమిత్తం వచ్చే గర్భవతుల సౌకర్యార్థం వారికి రక్షణగా దాదాపు 15 వేల రూపాయల అంచనాతో రైలింగ్ ఏర్పాటు చేశారు. పట్టణానికి చెందిన ఆర్ఎంపి వైద్యుడు నాగేంద్ర తన తల్లి పద్మావతి జ్ఞాపకార్థం ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ప్రతి శుక్రవారం దాదాపు 400 మంది గర్భవతులు వైద్యపరీక్షలకు వస్తుంటారు. సరైన ప్రహరీ రక్షణ లేకపోవడంతో వారు ఇక్కట్ల పాలుకాకుండా రైలింగ్ ఏర్పాటు చేశామని దాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా దాత నాగేంద్రను వైద్యాధికారి డాక్టర్ యల్లప్ప, సిబ్బంది ఘనంగా సత్కరించారు.

హిందూ సంఘాల ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

హిందూపురం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

తిరుమలలో లడ్డు ప్రసాదం తయారీ విషయంలో జరిగిన అపచార సంఘటనకు నిరసనగా హిందూపురం పట్టణంలో మంగళవారం హిందూ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ కలియుగదైవం శ్రీవేంకటేశ్వరస్వామి సన్నిధిలో ప్రసాదం తయారీ విషయంలో గత ప్రభుత్వం ఇంత దారుణంగా వ్యవహరించడం సరికాదన్నారు. దీనిపై విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిగి వేణుగోపాలరావు, జెపికె రాము, రమేష్‌రెడ్డి, రమేష్, రాయల్‌గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాదుస్తులు పంపిణీ

హిందూపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

క్రీడాకారులకు దుస్తులు పంపిణీ చేస్తున్న అనిల్‌కుమార్

శ్రీసత్యసాయి జిల్లా సీనియర్ మహిళ ఫుట్‌బాల్ జట్టు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సందర్భంగా ఫుట్‌బాల్ సంఘం అధ్యక్షులు జెవి అనిల్‌కుమార్ మంగళవారం క్రీడాకారులకు క్రీడా దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి పోటీలకు మహిళా జట్టు ఎంపికైన సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లో మంచి ప్రతిభ కనబరిచి జిల్లాకు మంచి పేరు తీసుకరావాలని ఆకాంక్షించారు. ఈ పోటీలు విజయవాడలోని సిద్ధార్థ ఇంజనీరింగ్ కళాశాలలో ఈ నెల 25,26 తేదీల్లో జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి శేఖర్, కార్యదర్శి మహమ్మద్, సలీం, ఎంజిఎం పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు లోకనాథ్, తదితరులు పాల్గొన్నారు.

లేపాక్షిలో పొలం పిలుస్తోంది కార్యక్రమం

లేపాక్షి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, నాయకులు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లేపాక్షి మండలంలోని రైతు సేవా కేంద్రం, లేపాక్షి-2, రైతు సేవా కేంద్రం లేపాక్షి-1, సోమిరెడ్డిపల్లిలో సర్పంచు ఆదినారాయణ అధ్యక్షతన వ్యవసాయశాఖ, అనుబంధశాఖల అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఎంపిడిఓ నరసింహనాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం రైతులకు సహాయ సహకారాలు అందించేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందన్నారు. రైతులకు అన్ని విధాల సహకరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుందన్నారు. ఎఒ శ్రీలత మాట్లాడుతూ పంటలు వేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలన్నారు. మరో రెండు రోజులుమాత్రమే గడువు వుందన్నారు. ఈకెవైసి చేయించుకున్న రైతులకు మాత్రమే వ్యవసాయశాఖ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వర్తిస్తాయన్నారు. ప్రతి రైతు భూసార పరీక్షలకు అనుగుణంగా రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రీయ ఎరువులు వాడాలన్నారు. అదేవిధంగా విత్తన శుద్ధి చేసుకోవడం వల్ల మొక్కలకు అశించే చీడపీడలను అరికట్టవచ్చన్నారు. పట్టు పరిశ్రమశాఖ అధికారి చంద్రమోహన్ మాట్లాడుతూ పట్టు పరిశ్రమశాఖ అమలు చేస్తున్న పలు పథకాలను వివరించారు. నూతనంగా షెడ్లు నిర్మించుకున్న వారికి 3.37 లక్షల రూపాయల రాయితీ వస్తుందన్నారు. మరి చంద్రికలకు 75 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. ఉద్యానవనశాఖ అధికారి మోహన్‌నాయక్ మాట్లాడుతూ పండ్లతోటల పెంపకంలో మెలకులను వివరించారు. ఆ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న పలు పథకాలను ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆనంద్‌కుమార్, సూర్యప్రకాష్, బిజెపి మండల అధ్యక్షులు నరసింహమూర్తి, జనసేన మండల కన్వీనర్ బాలాజీ, రైతులు, క్షేత్రస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

అక్రమ ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ సీజ్

కంబదూరు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ట్రాక్టర్లను అడ్డుకుంటున్న రెవెన్యూ అధికారులు

మండల పరిధి లోని నూతిమడుగు గూళ్యం ఇసుక రీచ్‌ల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు రటాక్టర్లను రెవెన్యూ అధికారులు మంగళవారం మండలకేంద్రంటలని చాకలిరేవు వంక వద్ద పట్టుకున్నారు. రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి జరిమానా విధించినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు.

చదువుతో పాటు సాటి మనిషికి సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలి

-ఘనంగా జాతీయ సేవా పథకం దినోత్సవం

కళ్యాణదుర్గం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ డే నిర్వహిస్తున్న దృశ్యం

విద్యార్థులు చదువుతో పాటు సాటి మనిషికి సహాయం చేసే గుణాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని, నిస్వార్థంగా చేసే సేవాగుణం సమాజానికి ఎంతో అవసరమని స్తానిక శ్రీ విరక్తిగవిమఠం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శైలజారాణి పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జాతీయ సేవా పథకం దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశానికి అమెఅధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎస్‌కెయూ రెక్టార్ ప్రసంగిస్తూ 1969 సెప్టెంబర్24 జాతిపిత మహాత్మాగాంధీ స్ఫూర్తితో జాతీయ సేవా పథకం రూపుదిద్దుకందని తెలిపారు. విద్యార్థులు జాతీయ సేవలో భాగస్వామ్యులు కావాలని, దేశపురోగతికి, సమైక్యతకు, విపత్తుల్లో సహాయ,సహకారాలు అందించాలనే భావజాలం అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కో-అర్డినేటర్ కోనంకి శ్రీధర్ మాట్లాడుతూ కళాశాలలో జాతీయ సేవా పథకం కింద విద్యార్థుల్లో సామాజిక స్పృహ పెంపొందిస్తున్నట్లు తెలిపారు. విజయవాడ వరద బాదితుల కోసం విరాళాలు సేకరించడంలో ముందున్నారన్నారు. ప్లాస్టిక్, డ్రగ్స్ రహిత సమాజం కోసం చైతన్య కార్యక్రమాల్లో పాల్గొన్నారన్నారు.ఈ కార్యక్రమంలో ఐక్యూఎసి కో-అర్డినేటర్ డా॥సూర్యనాగిరెడ్డి,రవిశంకర్; జోత్న, శ్యామ్‌సుందర్, రాధాకృష్ణ, గురుమోహన్, సుధాకర్, కలీముల్లా,వాలంటీర్లు పాల్గొన్నారు.

ఉత్తమ హెడ్మాస్టర్‌కు సన్మానం చేసిన తెలుగుదేశం నాయకులు

కణేకల్లు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త:



హెడ్‌మాస్టర్‌ను సన్మానిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని తుంబిగనూరు గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యులు వేంకటేశులు కి ఉత్తమ ప్రధానోపాధ్యుడు అవార్డు రావడంతో ఉపాధ్యాయులు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తేదేపా నాయకులు మాట్లాడుతూ ప్రధానోపాధ్యులు వెంకటేశులు అటో తోటీ ఉపాధ్యాయులతోనూ, విధ్యార్థులతోనూ స్నేహ సంభంధాలతో ఉత్తమ విధ్యను అందించే వాళ్ళని కొనియాడారు, ఇలాంటి ఉపాధ్యాయులకు అవార్డు అనేదీ ఎంతో శక్తిని బలాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలలో తెలుగుదేశం పార్టీ నాయకులు జయశీలరెడ్డీ, కొట్రాగౌడ్ ప్రభాకరగౌడ, వన్నూరుస్వామీ, మధ్దు వారీ విధ్యాకమిటీ చెర్మన్ వీరేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు

- పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయాధికారి మంజునాథ్

అమరాపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యం

రైతులు వ్యవసా యంలో యాజ మాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవ చ్చని వ్యవసాయా ధికారి మంజునాథ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ సభ్యులు కె.నరసింహమూర్తి, ఎస్‌సి సెల్ నియోజకవర్గం అధ్యక్షులు జయకుమార్, తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన నాగరాజు తన పొలంలో సాగుచేసిన వేరుశనగ పంటను మంగళవారం వారు పరిశీలించారు. ఈ సందర్భంగా భూసార పరీక్షలు, పంట దిగుబడులు, చీడపీడ నివారణ చర్యల గురించి అవగాహన కల్పించారు. వ్యవసాయంలో నూతన సాంకేతిక విప్లవాన్ని తీసుకొచ్చేందుకు పొలం పిలుప్తోంది కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రైతులకు ఎరువులు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో వుంటాయన్నారు. సిరికల్చర్ అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ ఎస్‌సి, ఎస్‌టిలకు మల్బరీషెడ్ నిర్మాణం కోసం 90 శాతం సబ్సిడీ ఇవ్వడం జరుగుతుందన్నారు. మల్బరీ సాగుకు ఎకరానికి 22 వేల రూపాయలు అందించడం జరుగుతుందన్నారు. వెటర్నరీలో అందించే సంక్షేమ పథకాలను వెటర్నరీ అసిస్టెంట్ జ్యోస్న వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఇఒ అమర్నాథ్‌రెడ్డి, సెరికల్చర్ అసిస్టెంట్ సౌమ్య, పార్లమెంట్ తెలుగుదేశం ఉపాధ్యక్షులు రఘుయాదవ్, టిడిపి నాయకులు తిప్పేస్వామి, కృష్ణమూర్తి, మాజీ ఎంపిటిసి ధనుంజయ, కాంతరాజు, తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమం

విడపనకల్లు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

మండల కేంద్రం లోని బిసి బాలికల వసతి గృహంలోని విద్యార్థినిలకు మాదకద్రవ్యాలపై ఎక్సైజ్ సబ్‌ఇన్ స్పెక్టర్ ప్రవీణ్‌కు మార్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత గంజాయి, మత్తు పదార్థాలకు బానిసైపోతోందని విద్యార్థి దశ నుండే ఈ వ్యసనాలకు అలవాటు పడడంతో వారి జీవితాలు నాశనమవుతున్నాయన్నారు. విద్యార్థులు మంచి ప్రవర్తనపై దృష్టి సారించాలన్నారు. ఫోక్సో చట్టం, రహదారి భద్రత నియమాలు, తదితర వాటిపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ ఫక్రున్న, వసతి గృహం సంక్షేమ అధికారిని శాంతకుమారి, తదితరులు పాల్గొన్నారు.

సిఎం సహాయనిధికి గోవిందపేట సేవాసమితి సభ్యుల విరాళం

పుట్టపర్తి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కలెక్టర్‌కు చెక్‌ను అందిస్తున్న గోవింద పేట సేవా సమితి సభ్యులు

విజయవాడ వరదబాధితుల సహాయ నిధి కొరకు పుట్టపర్తికి చెందిన గోవింద పేట సేవా సమితి సభ్యులు తమ వంతు విరాళం అందించారు. ఈ మేరకు మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం నందు ముఖ్యమంత్రి సహాయ నిధి పేరిట రూ.50 వేల చెక్కును జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్‌కు అందించారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ అసిస్టెంట్ బిసి వెల్ఫేర్ ఆఫీసర్ సి.రామప్ప,కె.క్రిష్ణమోహన్, ఎం.వి.నాయుడు, డి.షామీర్ తదితరులు పాల్గొన్నారు.

పొలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం

విడపనకల్లు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులు

మండలంలోని ఉండబండ, చీకరగురికి గ్రామాల్లో మంగళవారం పిలం పిలుస్తోంది కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఎడిఎ పద్మజ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగు వ్యయాన్ని తగ్గించడం, మెరుగైన సాగు పద్ధతులు పాటించడం, సహజ వ్యవసాయాన్ని ప్రోత్సహించడం, ఉత్పాదకతను పెంచడంతో పాటు రైతుల ఆదాయ స్థాయిలను పెంచడం అంతిమ లక్ష్యమన్నారు. ఇందులో భాగంగా రైతులతో కలిసి కంది పొలాన్ని సందర్శించారు. ఆకు తొలిచే పురుగు నివారణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించార

టౌన్ బ్యాంక్ అధ్యక్షుడు జెఎల్ మురళీధర్‌కు సన్మానం

జెఎల్ మురళీని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

తెలుగుదేశం రాష్ట్ర కార్యదర్శి అనంతపురం అర్బన్ బ్యాంక్ చైర్మన్ మురళీధర్‌కు అనంతపురం నగరం పరిధజలోని సిమెంట్ కంపెనీ డీలర్ల సంఘం ఆధ్వర్యంలో ఘనంగాసన్మానించారు. మంగళవారం అనంతపురం అర్బన్ బ్యాంకు కార్యాలయంలో సిమెంట్ కంపెనీ డీలర్లు సుధాకర్ గౌడ్, సోమశేఖర్‌రెడ్డి, గోపిసాయినాథ్ పార్థసారధి తదితరులు శాలువాతో ఘనంగా సత్కరించారు. టౌన్ బ్యాంకు అధ్యక్షులుగా బ్యాంకు ప్రగతికి తోడ్పాటు అందించడంతోపాటు గతంలో 10 కోట్లు ఉన్న టర్నోవర్‌ను 800 కోట్లకు పెంచడంతోపాటు సంస్థకు ఎనలేని కృషి చేశారని కొనియాడారు. అలాగే సామాజిక కార్యక్రమాలు చేయడంతో అతని సేవలు గుర్తించి ఇటీవల ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ యూనివర్సిటీ డాక్టరేట్ బిరుదును ప్రధానం చేశారన్నారు. జెఎల్ మురళీధర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

పేద రైతు ఆత్మహత్యకు కారణం రెవెన్యూ అధికారులే

అధికారులతో మాట్లాడుతున్న సాకే హరి

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

సమస్యల పరిష్కారం కోసం ఏళ్ల తరబడి కార్యాలయాలు చుట్టు తిరగలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని దీనికి పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారులదేనని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి మండి పడ్డారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిఆర్ఓ ఛాంబర్ ముందు పేద రైతు సూర్యనారాయణ ఆత్మహత్య చేసుకోవడానికి పూర్తి బాధ్యత రెవెన్యూ అధికారులదే అటూ సాకే హరి ధర్నా చేపట్టారు. డీఆర్ఓ రామకృష్ణారెడ్డి సూర్యనారాయణ ఆత్మహత్యపై విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటూ ఆ కుటుంబానికి న్యాయం చేస్తామని హామీ ఇవ్వడంతో ధర్నా విరమించారు. సాకే హరి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాల నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయన్న గంపెడాశతో జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చి పరిష్కారం కాక నిరాశకు లోనవుతున్నారని ఆవేదన చెందారు. ఇప్పటికైనా రెవెన్యూ, పోలీసు యంత్రాంగాల్లో మార్పు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసి నాయకులు ఉమామహేశ్వరి రామకృష్ణ, నారాయణస్వామి, మాధవయ్య, ఆది, ఈశ్వరయ్య, వన్నూరప్ప, గోపాలు తదితరులు పాల్గొన్నారు.

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ దీక్షకు మద్దతుగా సిండికేట్‌నగర్‌లో పూజలు

అంజినేయస్వామి దేవాలయంలో పూజలు నిర్వహిస్తున్న జనసేన,టిడిపి నాయకులు

అనంతపురం రూరల్,సెప్టెంబర్24ప్రభాతవార్త:

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ తిరుపతి లడ్డు కల్లీని నిరసిస్తూ చేపట్టిన ప్రాయశ్చిత్త దీక్షకు మద్దతుగా అనంత రూరల్ మండలం రాచానపల్లి పంచాయితీ సిండికేట్‌నగర్‌లోని అంజినేయస్వామి దేవాలయంలో జనసేన రాష్ట్రాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాకే పవన్‌కుమార్,టిడిపి మండల కన్వీనర్ జింకా సూర్యనారాయణ,స్టోర్ డీలర్ కుళ్లాయిబాబు,స్థానిక టిడిపి,జనసేన నాయకులు,కార్యకర్తలు ఆకుపూజ నిర్వహించి స్వామివారికి ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మాజీ సిఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుమల లడ్డునూ కలుషితం చేసి కోట్ల మంది హిందూవుల మనోభావాలు తీవ్రంగా దెబ్బతీయడం జరిగిందని తిరుమల లడ్డును కలుషితం చేసిన జగన్ అండ్ టీంను వదిలేది ప్రసక్తిలేదన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన నాయకులు బిల్లా నాగరాజు,పూత్త ఎర్రిస్వామి, వీరేష్,ఓబుళపతి, లింగమయ్య, బసి,దేవర కోండ మహేష్,మంజు, రామకృష్ణ, యువరాజు, నజీమ్,రవికుమార్,రమేష్, శ్రీనాథ్, మహమ్మద్ రఫి,బాబు, వెంకటేష్, సుధాకర్,మల్లికార్జున,మూర్తి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పూజ కార్యక్రమంలో పాల్గొన్న సిండికేట్ నగర్ స్టోర్ డీలర్ కుళ్లాయి బాబు

పివికెకె ఐటీలో 5 రోజుల ఎఫ్‌డిపి శిక్షణా కార్యక్రమం ప్రారంభం

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త ప్రతినిధి

పివికెకె ఐటి ఎలక్ట్రానిక్స్, కమ్యునికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ) విభాగం, జేఎన్టీయూఏ ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ సెంటర్ (ఎఫ్‌డిసీ)తో కలిసి ఏఐ ఇంటిగ్రేటెడ్ గ్రీన్ వైర్‌లెస్ కమ్యునికేషన్ అండ్ సెన్సార్ టెక్నాలజీస్‌పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (ఎఫ్‌డిపీ)ను ప్రారంభించింది. ఎఫ్‌డిసీ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.ప్రశాంతి ప్రారంభోత్సవ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. తన ప్రారంభ ప్రసంగంలో ప్రొఫెసర్ ప్రశాంతి వైర్‌లెస్ కమ్యునికేషన్, సెన్సార్ టెక్నాలజీలపై ఏఐ యొక్క విప్లవాత్మక ప్రభావాన్ని నొక్కిచెప్పారు. ఈ అభివృద్ధి చెందుతున్న రంగంలో తాజా పరిణామాలను అన్వేషించడానికి ఈ ఎఫ్‌డిపి ఫ్యాకల్టీ సభ్యులకు ఒక అద్భుతమైన వేదికగా ఉపయోగపడుతుందని ఆమె ప్రస్తావించారు. ఎ స్‌బిఈఎస్ చైర్మన్ డా.పల్లె కిషోర్, ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్, ఎఫ్‌డిపి కోఆర్డినేటర్ డాక్టర్ పి.దీప్తి జోర్దానా వంటి ప్రముఖ అతిథులు సమావేశాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. మేనేజ్‌మెంట్ ప్రతినిధి కె.శ్రీకాంత్‌రెడ్డి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ ఎం.వి.శ్రీరాజ్ కూడా హాజరయ్యారు. జెఎన్‌టియుఏ సీఈ ఈసీఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్, విభాగాధిపతి డాక్టర్ జి.మమత ప్రత్యేక అతిథిగా కార్యక్రమానికి వచ్చారు. ఈ సమగ్ర అనుభవం ఏఐ-ఇంటిగ్రేటెడ్ గ్రీన్ వైర్‌లెస్ కమ్యునికేషన్, సెన్సార్ టెక్నాలజీలలో వారి జ్ఞానాన్ని, నైపుణ్యాలను పెంపొందించడానికి లక్ష్యంగా పెట్టుకుంది.

డిఎస్‌పి వెంకటేశ్వర్లకు సన్మానం

డిఎస్‌పిని సన్మానిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ డిఎస్పీగా వెంకటేశ్వర్లు పదవి బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. వాల్మీకి బోయ సంఘం నాయకులు రాప్తాడు డిఎస్‌పి కార్యాలయంలో వెంకటేశ్వర్లను రాప్తాడు సర్కిల్‌ఇన్స్పెక్టర్ శ్రీహర్షను మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి రాష్ట్ర కార్యదర్శి చెడిపోతుల కేశవ, రాష్ట్ర గౌరవాధ్యక్షులు అంకె రామలింగయ్య, అనంతపురం జిల్లా అధ్యక్షులు బోయ మాధవయ్య, అనంతపురం టౌన్ ప్రధాన కార్యదర్శి అంకె ముత్యాలు, బుక్కరాయ సముద్రం మండలం అధ్యక్షులు టి.ఆదినారాయణ, రాప్తాడు యూత్ వింగ్ అధ్యక్షులు కొండపల్లి మోహన్ తదితర వాల్మీకి సంఘం నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వాల్మీకి సంఘం నాయకులు మాట్లాడుతూ.. జిల్లాలో రాజకీయ పార్టీలకు అతీతంగా శాంతి భద్రతలు కాపాడాలని, అసాంఘీక కార్యకలాపాల పట్ల ఉక్కుపాదం మోపాలని కోరామన్నారు.

వైసిపి జిల్లా అధ్యక్షుడు అనంతను కలిసిన శ్రేణులు

వెంకట్రామిరెడ్డికి పుష్పగుచ్ఛాలు అందజేస్తున్న లావనూరు శోభా మధుసూధనరెడ్డి, జోజోడే కుమార్

పామిడి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

వైసీపీ జిల్లా అధ్యక్షుడుగా ఎన్నికైన అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని కిసాన్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు శోభామధుసూదనరెడ్డి, పార్టీ పట్టణ కన్వీనర్ జోజోడే కుమార్ సోమవారం కలిసి అభినందనలు తెలియ జేస్తూ ఆయనను ఘనంగా సన్మానించారు. రాజకీయ నేపథ్యం ఉన్నటువంటి కుటుంబం ఎంపిగా ఎమ్మెల్యేగా రాజకీయాల్లో అపార అనుభవాన్ని గడించిన అనంత వెంకటరామిరెడ్డిని జిల్లా అధ్యక్షులుగా నియమించిన అధినేత జగన్ మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసిన వారు ఆయన నాయకత్వంలో పార్టీ పూర్వ వైభవాన్ని సంతరించుకుంటుందన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. శ్రేణుల్లో చైతన్యం తీసుకొస్తూ ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రజలకు వివరిస్తూ 2029 ఆంధ్రప్రదేశ్‌లో వైసిపికి ఘన విజయాన్ని సాధించి పెట్టి తిరిగి జగన్ మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయటమే మా లక్ష్యం అని లావనూరు శోభామధుసూదనరెడ్డి, జోజోడే కుమార్ వెల్లడించారు. ఆర్‌సి.వెంకట్రామిరెడ్డి, బద్రినాయక్, కొత్తపల్లి సూర్యనారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రోజూ తినే ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోండి

- ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ

సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ ఉమా శంకరమ్మ

శింగనమల, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ప్రతిరోజు మనం తీసుకునే ఆహారంలో చిరుధాన్యాలు ఉండేలా చూసుకోవాలని ఐసిడిఎస్ సిడిపిఓ ఉమా శంకరమ్మ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని ఐసిడిఎస్ కార్యాలయంలో పోషకాహార మాసోత్సవాల సందర్భంగా సర్పంచు నాగమునెమ్మ అధ్యక్షతన సిడిపిఓ ఉమా శంకరమ్మ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ ఉమా శంకరమ్మ మాట్లాడుతూ.. రక్తహీనత, పిల్లల ఎదుగుదల, ఆహారంలో వైవిధ్యత గురించి తెలుపుతూ గ్రామంలో దొరికే ఆకుకూరలు కూరగాయలు, తక్కువ ధరకు లభించే పండ్లు చిరుధాన్యాలతో వంటలు చేసుకుని తినాలని పేర్కొన్నారు. వీటి వల్ల పిండి పదార్థాలు, మాంసపు కృత్తులు, విటమిన్లు, మినరల్స్ లభిస్తాయని, రక్తహీనత తగ్గి ఎదుగుదల బాగుంటుందన్నారు. అలాగే ఆరు నెలలు దాటిన పిల్లలకు అన్న ప్రాసన కార్యక్రమం జరిపి వెయ్యి రోజుల సంరక్షణ బాలామృతంలో ఉండే పోషకాల గురించి తల్లులకు తెలపాలని అంగన్‌వాడీ వర్కర్లకు సూచించారు. అనంతరం గర్భవతులకు శ్రీమంతాలు, ఆరు నెలలు దాటిన చిన్నారులకు అన్నప్రాస కార్యక్రమంలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్లు కౌశల్య, ధనలక్ష్మి, ఉమాదేవి, వాణిశ్రీ, హేమలత, అన్నపూర్ణమ్మ, జ్యోతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పిల్లల తల్లులు, గర్భవతులు పాల్గొన్నారు.

పాలం పిలుస్తోంది కార్యక్రమం

పాలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న దృశ్యాలు

పామిడి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

పామిడి మండలంలోని కండ్లపల్లి, సొరకాయల పేట గ్రామంలో పొలంపిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతులకు ఆధునిక సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం కల్పించడం, వివిధ పంటలలో చీడపీడల నివారణ, తెగుళ్ల నివారణకి సూచనలు అందించారు. అలాగే ప్రభుత్వం వారు వ్యవసాయశాఖ ద్వారా చేస్తున్న కార్యక్రమాలను రైతులకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లోన్ని వేరుశనగ, వరి, కంది, దానిమ్మ పంటలను పరిశీలించారు. వరిలో దోమపోటుకు పెస్సాలోన్ (ట్రిఫ్లూజోన్‌పైరిన్ 10శాతం, ఎస్‌సి, 94 ఎంఎల్ ఒక 0.47 ఎంఎల్/ లీటరు నీటికి కలిపి ఎకరానికి వినియోగించాలి, సుడిదోమ నివారణకు కాలాఇబాటలు ఏర్పాటు ఏర్పాటు చేసుకోవడం, ఆసిపేట్ 300 గ్రా/ఒక ఎకరాకు, ఫ్లోనికమిడ్ 80గ్రా ఎకరాకి, బూప్రోఫెజిన్ 1.6ఎంఎల్/1 లీటరు నీటికి ఏదైనా పిచికారి చేసుకోవచ్చని తెలిపారు. వేరుశనగలో ఆకుమచ్చ తెగులుకు సాస్ (కార్బెండజోమిట్ మాంకోజబ్) 100 గ్రా ఎకరాకు పిచికారి చేయాలి. అదే విధంగాకందిలో.. స్టెరిలైటి మొసైక్ వైరస్‌వెర్రి తెగులు నివారణకు విత్తిన 60-90 రోజుల వ్యవధిలో 3 గ్రా.గంధకపు పొడి (లేదా) ప్రొపగైట్ 1-2 మి/లీటర్ల నీటికి 10 రోజుల కొకసారి రెండు దఫాలుగా పిచికారి చేయాలి. కార్యక్రమంలోమండల వ్యవసాయ అధికారి దిలీనా వసుంధర, ఎ అండ్ ఓ శ్రీనివాసరావ్, విహెచ్ఎ, వర్మ, ఎంపిఈఓ రామాంజినేయులు, కండ్లపల్లి గ్రామము, సొరకాయల గ్రామ రైతులు శివారెడ్డి, పుల్లారెడ్డి, వెంకటరామిరెడ్డి, వన్నూరప్ప మొదలగు వారు పాల్గొన్నారు.

ఎంపిడిఓ కార్యాలయాన్ని సందర్శించిన అసిస్టెంట్ కలెక్టర్ వనూత్న

రికార్డులను తనిఖీ చేస్తున్న అసిస్టెంట్ కలెక్టర్ వినూత్న

నార్పల, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయాన్ని మంగళవారం జిల్లా అసిస్టెంట్‌క లెక్టర్ వినూత్న సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ దివాకర్, తహశీల్దారు అరుణకుమారి, ఇఓఆర్డి శైలజారాణి, ఎంపిడిఓ కార్యాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బందితో అసిస్టెంట్ కలెక్టర్ ప్రత్యేకంగా సమావేశమై పలు అంశాలతో చర్చించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్‌క లెక్టర్ మాట్లాడుతూ.. మండల సర్వసభ్య సమావేశం ఎన్ని రోజులకోసారి నిర్వహిస్తారు. ఎవరెవరు పాల్గొంటారన్న విషయాలపై చర్చించారు. ఎంత మందికి జాబ్‌కార్డులు ఉన్నాయి, మండలంలో ఎక్కడెక్కడ ఉపాధి పనులు జరుగుతున్నాయి, ఇంత వరకు ఎన్ని రోజులు ఉపాధి పనులు జరిగాయి అనే అంశాలపై ఎపిఓ ఎర్రమ్మతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కృష్ణయ్య, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఉమాదేవి, డిప్యూటీ తహశీల్దారు లక్ష్మినరసింహులు, సీనియర్ అసిస్టెంట్ నూర్‌మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సమతా సైనిక్ దళ్ 100 సంవత్సరాల ఉత్సవం

సమతా సైనిక్ దళ్ 100 సంవత్సరాల సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం.

అనంతపురం రూరల్,సెప్టెంబర్24ప్రభాతవార్త:

బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్థాపించిన మాతృ సంస్థ అయిన మతా సైనిక్ దళ్ 100 సంవత్సరంలోకి అడుగు పెడుతున్న సదర్భంగా నగరంలోని అంబద్కర్ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి నాయకులు ఘనంగా 100 సంవత్సరాల ఉత్సవంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు సుగమంచి శ్రీనివాసులు మాట్లాడుతూ ఊరికి ఒక శాఖ,ఇంటికి ఒక సైనికుడు మన రక్షణ మన చేతులోనే అనే నినాదంతో ప్రతి సమతా సైనిక్ దళ్ సైనికుడు అడుగుజాడల్లోనే నడవాలన్నారు.మహద్ చెరువు పోరాటం నుంచి దాదాపుగా 9 పోరాటాలు చేసి బౌద్ధ ధర్మ దీక్షరకుబాబాసాహెబ్ దేశం కోసం ఎంతగానోశ్రమించడం జరిగిందన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడీ అనంత జిల్లా సమతా సైనిక్ దళ్ నాయకులు మల్లేష్,విజయ్,మురళి,ఓబిలేసు, హరి, గంగాధర్, ఉమామహేశ్వరి,వెంకటేష్, దాము,ఆష్, శ్రీకాంత్, సతీష్, నందకుమార్, శ్రీనివాసులు,మధు,రాము తదితరులు పాల్గొన్నారు.

ఖరీఫ్‌లో పంటలు సాగుచేసిన ప్రతి రైతు పంట వివరాలు నమోదు చేసుకోవాలి...

అనంతపురం రూరల్,సెప్టెంబర్24ప్రభాతవార్త:

పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహిస్తున్న అధికారులు

అనంత రూరల్ మండలంలో ఖరీఫ్ పంటలు సాగు చేసుకున్న ప్రతి రైతు వారి పంటలను తప్పకుండా ఈ కేవైసి,చేసుకుని పంటలను నమోదు చేసుకోవాలని జెడిఏ ఉమామహేశ్వరమ్మ, ఏడిఏ రవి,ఏఓ శశికళ రైతులకు తెలిపారు. మంగళ వారం అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి, ఏ.నారాయణపురం పంచాయితీలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి గ్రామాల్లోనిరైతు సేవా కేంద్రాలను తనిఖీ చేశారు. అనంతరం వారు రైతులకు ప్రత్యామ్నాయ పంట విత్తనాలను అందజేసి,మట్టీ పరీక్ష ఫలితాల కార్డులు,కౌలు రైతు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఓబులేసు,ఏఈఓ మురళికృష్ణ,నాగలత,రైతులు పాల్గొన్నారు.

గుమ్మేపల్లిలో ఇంది మంచి ప్రభుత్వం

స్టిక్కర్లను పంపిణీ చేస్తున్న డేగల కృష్ణమూర్తి

శింగనమల, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

మండల పరిధిలోని గుమ్మేపల్లి గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ ఆదేశాల మేరకు టిడిపి జిల్లా అధికార ప్రతినిధి డేగల కృష్ణమూర్తి ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు నిర్వహజంచారు. ఈ సందర్భంగా డేగల కృష్ణమూర్తి మాట్లాడుతూ.. వందరోజుల్లో వందకుపైగా చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది నాగరాజు, నవీన్, టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన డిఎస్పీని మర్యాపూర్వకంగా కలిసిన మండల టిడిపి నాయకులు

రాప్తాడు, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

రూరల్ డిఎస్పీగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లను తెలుగుదేశం పార్టీ నాయకులు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు నారాయణస్వామి, జయరాముడు మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు నిజాయితీగా, నిక్కార్సిగా పని చేసి కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు.

డిఎస్పీని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

వ్యవసాయ సూచనలు సలహాలు పాటించండి

పొలం పిలుస్తుంది కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీపీ,సర్పంచు

బుక్కరాయసముద్రం సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వ్యవసాయ అనుబంధ శాఖల సూచనలు సలహాలు పాటించి, రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సబ్సిడీలను సద్వినియోగం చేసు కోవాలని ఎంపీపీ దాసరి సునీత అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని పసులూరు,కొత్తపల్లి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం గ్రామ సర్పంచు కల్పనరెడ్డి అధ్యక్షతు నిర్వహించారు.ముఖ్యఅతిథులుగా ఎంపీపీ సునీత పాల్గొని ఈ సందర్భంగ రైతులను ఉద్దేసించి మాట్లడుతూ సరికొత్త ఆధునిక పద్ధతులను టెక్నాలజీలను ఉపయోగించి వ్యవసాయంలో అదిక దిగుబడులు సాదించాలి ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఒక్కరు అవగాహన కల్పించుకొని వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.జాతీయ ఉపాధి హామిపథకం ద్వారా పాడి రైతులకు పశువుల పాకలు,సిరికల్చర్ రైతులకు షెడ్లను సబ్సిడీ కింద ఇస్తున్నారు. ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం జిల్లా పట్టు పరిశ్రమ అదికారి ఆంజనేయులు మాట్లడుతూ ఆధునిక పద్ధతుల్లో తక్కువ సమయంలో మల్బరి పంటలతో అదిక ఆదాయం పొందవచ్చును,పశువులకు గాలికుంటు టీకాలు వేస్తున్నారు వీటిని కూడ ప్రతి రైతు ప్రతి పశువుకు గాలికుంటు వ్యాధులు రాకుండ ముందు జాగ్రతగా టీకాలు వేయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాదికారి శ్యామ్‌సుందర్‌రెడ్డి,మైక్రో ఇరిగేషన్ అదికారి హరిత,గ్రామ ఉద్యాన సహాయకులు మునికుమార్,గ్రామ పశు సహాయకుడు రాజేంద్ర,టిడిపి నాయకులు మాజీ సర్పంచు రామక్రిష్ణారెడ్డి,బుల్లే నారాయణస్వామి, వెంకటరాముడు, లక్ష్మినారాయణరెడ్డి, ఈరప్ప గ్రామ రైతులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 30న ఛలో కలెక్టరేట్

- సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్

నిరసన పాంప్లెట్లను విడుదల చేస్తున్న సిఐటియు నేతలు

అనంతపురం, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త బ్యూరో

జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ శాఖలలో, స్థలాలలో పని చేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పర్మినెంట్‌కై ఈ నెల 30వ తేదిన దేశ వ్యాప్తంగా, రాష్ట్రంలో అన్ని కలెక్టరేట్‌ల ఎదుట వేలాది మంది ఉద్యోగులు, కార్మికులతో ఆందోళన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.నాగేంద్రకుమార్ తెలియజేశ్శారు. గణేనాయక్ భవనంలో మంగళవారం నాడు సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి, జిల్లా ఉపాధ్యక్షులు ఎన్నికల రామాంజినేయులు నగర అధ్యక్ష కార్యదర్శిలు శ్రీనివాసులు, వెంకటనారాయణ, చంద్రశేఖర్‌లు కలిసి కరపత్రాలు విడుదల చేశారు. కాంట్రాక్టు, పర్మినెంటేతర కార్మికులు, దీర్ఘకాలిక సమస్యలపై ప్రస్తుత ప్రభుత్వాల వైఖరులను దుయ్యబట్టారు. టైం స్కేల్, కంటిజెంట్, పార్ట్ టైం, గెస్ట్ , పీస్ రేట్, గౌరవ వేతనం తదితర నాన్ రెగ్యులర్ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా వేతనాలు సౌకర్యాలు అమలు చేయానలి ఎ స్.నాగేంద్రకుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ పథకాలు, ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రభుత్వ సొసైటీలు, యూనివర్సిటీలు, స్థానిక సంస్థలు, కసాపురం వంటి ధార్మిక సంస్థల్లో నాన్ పర్మినెంట్ కార్మికులు, ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయానలి, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. 2014 జూన్‌లో ముందు నుంచి నేషనల్ హెల్త్ మిషన్ ఇతర వైద్య ఆరోగ్య స్కీముల్లో పని చేస్తున్న స్టాఫ్ నర్సులు, మెడికల్ కాలేజ్ సిబ్బంది, వివిధ వైద్య విభాగాల్లో వయోపరిమితి లిచ్చి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలగించిన ఉద్యోగులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా కక్షపూరితంగా వ్యవహరించే స్థానిక నాయకుల్ని కట్టడి చేయాలని కోరారు.

ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల కృషి వెలకట్టలేనిది

మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి. ప్రసాద్

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

.స్థానిక యస్‌వి డిగ్రీ,పిజి కళాశాలలో ఘనంగా జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముక్య అతిథిగా హాజరైనటువంటి కళాశాల వైస్ చైర్మన్ సి.చక్రధర్‌రెడ్డి హాజరై విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుంచే సేవాభావం, క్రమశిక్షణ, అంకితభావం అలవర్చుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలోను, ప్రజలను సమాజ సేవ పట్ల చైతన్య పర్చడంలోను ఎన్ఎస్ఎస్ వాలెంటీర్ల కృషి వెల కట్టలేనిదని కొనియాడారు. అంతేకాకుండా ప్రతితఫలం ఆశించకుండా సేవా మార్గం పట్టేవారే ఎన్ఎస్ఎస్‌లో వాలెంటీర్లుగా చేరతారు అని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎన్ఎవి.ప్రసాద్ మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న వారి

జాతీయ సేవా పథక దినోత్సవానికి హాజరైన ఎమ్మెల్యే కాలవ

ఎమ్మెల్యేను సన్మానించిన కళాశాల బృందం

ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులను సన్మానిస్తున్న కళాశాల బృందం

రాయదుర్గం రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త: స్థానిక డిగ్రీ కళాశాలలో మంగళవారం కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో జాతీయ సేవా పథక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన శాసనసభ్యులు కాల్వ శ్రీనివాసులుని ఎన్సిసి క్యాడెట్లు అథిది ఆహ్వాన డ్రిల్ విన్యాసాలతో సభా వేదిక వద్దకు తీసుకువచ్చారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కళాశాల ప్రిన్సిపాల్ డా. ఆర్ రఘురామమూర్తి ప్రసంగిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కళాశాలలోనూ దత్తత గ్రామాల్లోను, పట్టణంలోనూ వివిధ కార్యక్రమాల్లో చాలా ఉత్సాహంగా పాల్గొనడం జరుగుతున్నదని, కొత్తగా వచ్చిన ఎన్సిసి జట్టు మరియు మూడు ఎన్ఎస్ఎస్ జట్లు ఈ నాలుగు జట్లు కళాశాల అభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతున్నాయని, దీనికి ఎంతో గర్వపడుతున్నామన్నారు. అనంతరం కాల్వ శ్రీనివాసులు మాట్లాడుతూ విద్యార్థి జీవితంలో స్ఫూర్తి వంతమైన కార్యక్రమాల్లో ఎన్ఎస్ఎస్ ఒకటని, సామాజిక భావన మొలకెత్తే కార్యక్రమిదనీ, మీ గ్రామం మీ బందువులు మీకు తెలిసిన గ్రామాల్లో సామాజిక అలవాట్లు మనుషుల నడవడిక కొత్త విషయాలు తెలుస్తుందని, మంచి సమాజ నిర్మాణంలో మేము కూడా భాగస్వాములు కావాలనే భావన కలుగుతుందన్నారు. ఏడు రోజుల ప్రత్యేక శిభిరంలో మీకు టీం వర్క్ ఎలా పనిచేస్తుందో తెలుస్తుందని, గ్రామీణ ప్రాంతాల్లో అమాయక ప్రజలు ఉంటారని, వారికి పరిశుభ్రత గురించి చైతన్యవంతం చేసే అవకాశం మీదని, పనిచేసేది ఒక ఎత్తు అయితే స్నేహపూర్వకంగా ప్రధానంగా సమాజంలో ఎలా మెలగాలో తెలుస్తుందన్నారు. అందరూ కలిసస్తే ఏదైనా సాధించవచ్చుననే భావన కలుగుతుందని తెలియజేశారు. గ్రామాలు ప్లాస్టిక్ మయమవుతున్న సందర్భంలో అమ్మ లాంటి గోవుకు కూడా ప్లాస్టిక్ వల్ల ఇబ్బందులు ఎదురవుతున్నాయని, ప్లాస్టిక్ రహిత గ్రామాలు తయారు చేసే జాతీయ పథకంలో మీరంతా భాగస్వాములు అయినందుకు ప్రత్యేకించి అమ్మాయిల టీం కూడా ఉన్నందుకు రాయదుర్గం నియోజకవర్గ ఎమ్మెల్లేగా తాను గర్వమడుతున్నానన్నారు. సామాజిక సేవలో ఎన్ఎస్ఎస్ ద్వారా సేవాభావంతో పనిచచేసే మీరు మీ జీవితాల్లో మంచిగా రాణించాలని పిలుపునిచ్చారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డి.నారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం కళాశాల ఎన్ఎస్ఎస్ ద్వారా జాతీయ స్థాయికి వాలంటీర్లను పంపిన విశేషాలను, దత్తత గ్రామాల్లో వాలంటీర్లుచేసిన సేవలనుగూర్చి కరతాళధ్వనుల అభినందనల మధ్య సభను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీనివాసులు ఎన్సిసి సి.టి.ఓకిరణ్ నక్కల, ప్రోగ్రాంఆఫీసర్లు జి కోదండరాములు, దోడ్డ నాగప్ప, డి నారాయణ అధ్యాపకులు డా. లక్ష్మినారాయణ, బాబు, గురుమూర్తి, విజయ్‌కుమార్, బాల నరసింహులు, హరీషా, బాలరాజు, వెంకటేష్, గోవర్ధన్, ప్రశాంత్, షరీఫ్, చంద్రశేఖర్, నాగమణి, లలితకుమారి, వనిత తదితరులు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎన్సిసి క్యాడేట్లు పాల్గొన్నారు.

కదిరి ప్రాంత యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యం

- జాబ్ మేళాలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

కదిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

కదిరి ప్రాంత యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడమే తమ లక్ష్యమని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌టిఎస్‌ఎస్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు కదిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. జాబ్ మేళాలో డాక్టర్ స్మిత ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో నిరుద్యోగులు అన్ని విధాలా దగా పడ్డారన్నారు. ఎన్నికల్లో యువత ఎన్డీయే కూటమి చూపిన విశ్వాసాన్ని వమ్ము చేయకుండా ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు బాధ్యతగా పని చేస్తున్నారని నిరుద్యోగులకు అన్ని విధాలుగా తో డ్పాటు అందించడమే కూటమి లక్ష్యం అన్నారు. గత పాలకులు ఎన్నికల ముందు జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని మాట ఇచ్చి అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడకుండా మాట తప్పారని విమర్శించారు. వంద రోజుల పాలనలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుసకొచ్చామని నెలలో ఒకరోజు జాబ్ మేళా నిర్వహిస్తామని వచ్చే ఏడాది మార్చి లోగా ఆరు జాబ్ మేళాలు నిర్వహిస్తామని ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ స్పష్టం చేశారు. జాబ్ మేళాలో మెడ్‌ప్లస్, ముత్తూట్‌గ్రూప్స్, వివిధ కంపెనీలకు ప్రతినిధులు, నిరుద్యోగ యువత, కళాశాల సిబ్బంది హాజరయ్యారు.

ఏపీటీఎఫ్ జిల్లా శాఖలో విభేదాలు...!

- రాష్ట్ర కార్యదర్శి ఎంపిక నేపథ్యంలోనే - II మంది సభ్యులలో తొమ్మిది మంది ఒకరికి, మరొకరికి ఇద్దరు మద్దతు - రాష్ట్ర కార్యదర్శిగా హనుమప్పను ఎంపిక చేయాలని జిల్లా సబ్ కమిటీ తీర్మాణం - ఇద్దరు మద్దతు ఉన్న తాపిరెడ్డిని ఎంపిక చేసిన రాష్ట్ర కార్యవర్గం - ప్రతికా ప్రకటన ద్వారా రాష్ట్ర కార్యదర్శి ఎంపికను ఖండించిన జిల్లా శాఖ

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఫేడరేషన్ (ఏపీటీఎఫ్-257) జిల్లా శాఖలో నెలకొన్న అంతర్గత విభేదాలు భయటపడ్డాయి. రాష్ట్ర కార్యదర్శి ఎంపిక నేపథ్యంలో జిల్లాలో రెండు గ్రూపులుగా విడిపోవడం జరిగింది. తొమ్మిది మంది జిల్లా సబ్ కమిటీ సభ్యులు మద్దతు ఇచ్చిన వారిని కాదని, కేవలం ఇద్దరు మద్దతు ఇచ్చిన వారిని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడంతో ఆ ఎంపికను తీవ్రంగా వ్యతిరేఖిస్తున్నట్లు ఆ సంఘం జిల్లా శాఖ పత్రికా ప్రకటన ద్వారా ఖండించడం గమనార్హం.

అనంతపురం జిల్లా ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా బి.నరసింహులు 14 ఏళ్లు పనిచేస్తూ ఇటీవల పదవీ విరమణ పొందారు. ఆ పోస్టు భర్తీ కోసం ఈనెల 7న జిల్లా కేంద్రంలోని ఉపాధ్యాయ భవనంలో జిల్లా సబ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆ పోస్టు కోసం జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.హనుమప్ప, జి.తాపిరెడ్డి పోటీ పడ్డారు. అందులో హనుమప్పను 9 మంది, తాపిరెడ్డికి ఇద్దరు మద్దతు తెలియజేశారు. దీంతో ఆ ఇద్దరు తమ వర్గానికి చెందిన టీచర్లను సమావేశానికి పిలుచుకురావడంతో ఇరు వర్గాల మధ్య గొడవ జరిగింది. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని ఇరు వర్గాలను శాంతింపజేశారు. అయితే రాష్ట్ర కార్యదర్శిగా బి.హనుమప్పను ప్రతిపాదిస్తు జిల్లా శాఖ నుండి రాష్ట్ర శాఖకు లేఖ పంపించారు. ఆ తర్వాత రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించి జిల్లా శాఖ నుండి ప్రతిపాదించిన హనుమప్పను కాదని కేవలం ఇద్దరు మద్దతు ఉన్న తాపిరెడ్డిని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం జరిగింది. దీంతో జిల్లాలో విభేదాలు తారాస్థాయికి చేరుకున్నాయి. అంతే కాకుండా రాష్ట్ర కార్యదర్శి ఎంపికను తీవ్రంగా ఖండిస్తున్నామని, రాష్ట్ర కమిటీకి వ్యతిరేఖంగా ఏపీటీఎఫ్ జిల్లా శాఖ పేరుతో పూర్వపు రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు ప్రతికా ప్రకటన విడుదల చేశారు. ఆ ప్రకటనను ఆ సంఘం జిల్లా నాయకులు వారి వారి వాట్సాఫ్ గ్రూపులలో కూడా షేర్ చేయడంతో ఈ విషయం రాష్ట్ర, జిల్లా కమిటీలకు కూడా తెలుసు. ఇదే విషయం మరుసటి రోజు పత్రికల్లో రావడం జరిగింది. దీనిపై రాష్ట్ర కమిటీ స్పందించిన ఆ పత్రికా ప్రకటన ఎందుకు ఇచ్చారని జిల్లా అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శిని అడగగా...తమకు సంబంధం లేదని సమాధానం ఇచ్చారు. అలాంటప్పుడు మీరు ఖండన ఇవ్వాలని చెప్పగా...ప్రస్తుత పరిస్థితుల్లో తాము ఖండన ఇవ్వలేమని సమాధానం చెప్పినట్లు తెలిసింది. దీనిని బట్టి జిల్లా శాఖలో విభేదాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. జిల్లాలో బలమైన సంఘంగా పేరుపొందిన ఏపీటీఎఫ్-257 లోని నాయకుల మధ్య విభేదాల రావడం వలన జిల్లాలో సంఘానికి కొంత నష్టం వచ్చే అవకాశం ఉందని ఆ సంఘంలోని కొందరు నాయకులు తమ అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కనీసం ఇప్పటైనా రాష్ట్ర కమిటీ స్పందించి జిల్లా శాఖలో విభేదాలు లేకుండా, అందరు కలిసి పనిచేసేలా ప్రయత్నం చేయాలని కార్యకర్తలు కోరుతున్నారు.



APTF అనంతపురం జిల్లా శాఖ

మిత్రులారా రాష్ట్ర సంఘములో 14, 15 తారీఖున జరిగినటువంటి సబ్ కమిటీ సమావేశములోనూ కార్యవర్గ సమావేశములోనూ ఇటీవల అనంతపురం జిల్లా నుంచి రాష్ట్ర కార్యదర్శిగా ఉన్నటువంటి బి.నరసింహులు సార్ గారి కార్యదర్శి పదవికి ఖాళీ అవ్వడం జరిగింది. ఈ పదవి విషయం అయ్యి అనంతపురం జిల్లా శాఖ నుంచి ఏకగ్రీవంగా బి.హనుమప్ప గారిని జిల్లా శాఖ ప్రతిపాదించడమైనది.అయితే రాష్ట్ర సంఘం ఏకపక్షంగా నియంతృత్వ పోకడలతో ఏకపక్ష నిర్ణయాలు పాల్పడుతూ,జిల్లా శాఖ ప్రతిపాదించిన తీర్మానాన్ని పరిగణనలోకి తీసుకోకుండా కేవలం ఎమ్మెల్సీ ఉద్యమాల్లో పార్టీనని, జిల్లా సబ్ కమిటీ వ్యతిరేకించిన వ్యక్తిని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేయడం అనేది అనంతపురం జిల్లా శాఖ తీవ్రంగా ఖండిస్తుంది. జిల్లాకు ఎన్నిక చేసే వ్యక్తిని జిల్లాతో సంబంధం లేకుండా జిల్లా అభిప్రాయాన్ని గౌరవించకుండా ఏకపక్షంగా ఎన్నిక చేయడం జిల్లాను అవమానించడమేనని దీన్ని కార్యకర్తలు అందరూ గమనించాలని కోరుతున్నాము. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తీవ్రంగా రాష్ట్ర సంఘం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ నిరసన తెరిపి సమావేశాన్ని బాయ్ కాట్ చేయడం జరిగింది.

వాట్సాఫ్ గ్రూపుల్లో రాష్ట్ర కార్యదర్శి ఎంపికను ఖండిస్తూ జిల్లా శాఖ పేరుతో ఇచ్చిన పత్రికా ప్రకటన

ఆ ఎంపిక ప్రజాస్వామ్యబద్ధంగా జరగలేదు :ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బి.హనుమప్ప

రాష్ట్ర కార్యదర్శిగా తనను ఎంపిక చేయాలని జిల్లా సబ్ కమిటీ తీర్మాణం చేసి రాష్ట్ర కమిటీకి ప్రతిపాదనలు పంపించింది. అయితే రాష్ట్ర కమిటీ జిల్లా తీర్మాణాన్ని పక్కన పెట్టి, ఎలాంటి ఉద్యమాలలో పాల్గొనని వ్యక్తిని రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసింది. గత 20 ఏళ్లుగా జిల్లా సబ్ కమిటీ తీర్మాణం చేసిన వారినే రాష్ట్ర కమిటీ రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేస్తుంది. కానీ తాజాగా జరిగిన రాష్ట్ర కార్యదర్శి ఎంపిక విషయంలో రాష్ర కమిటీ ఎలాంటి నియమ, నిబంధనల పాటించకపోవడం బాధాకరం.

నా ఎంపిక ప్రజాస్వామ్యబద్ధంగానే జరిగింది : ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి జి.తాపిరెడ్డి

తాను ఏపీటీఎష్-257లో నాలుగోసారి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా పనిచేస్తున్నాను. రాష్ట్ర కార్యదర్శి పోస్టు కావాలనుకున్న వారి పేర్లు పంపించాలని రాష్ట్ర శాఖ నుంచి జిల్లా శాఖకు ఆదేశాలు వచ్చాయి. జిల్లా సబ్ కమిటీ ఇద్దరి పేర్లను పంపించింది. రాష్ట్ర సబ్ కమిటీ సమావేశంలో 13 మంది సభ్యులలో తనకు పది మంది, మరొకరికి ముగ్గురు మద్దతిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో 24 మంది సభ్యులలో 18 మంది తనకు మద్దతిచ్చారు. మిగిలిన ఆరు మంది ఎవరికి మద్దతు ఇవ్వలేదు. రాష్ట్ర కార్యవర్గం ప్రజాస్వామ్యబద్ధంగానే తనను రాష్ట్ర కార్యదర్శిగా ఎంపిక చేసింది. జిల్లా శాఖ తనను కలుపుకుంటే వారితో కలిసి పనిచేయడానికి సిద్ధంగానే ఉన్నాను.

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం ప్రభుత్వం వ్యవసాయస అధికారులు, శాస్త్ర వేత్తలను రైతుల పొలానికే వెళ్లేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని కళ్యాణదుర్గం పట్టణంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని లాంఛనంగా జెండా ఊపి ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు ప్రారంభించారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చడం కోసం వారంలో ప్రతి మంగళవారం, బుధవారం రోజున వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, ప్రజాప్రతినిధులు పొలం వద్దకు వెళ్లి తక్కువ పెట్టుబడులతో ఎక్కువ దిగుబడులు సాధించేలా పంటలపై అవగాహన కార్యక్రమాలు చేపట్టడం, వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు, పరికరాలు వాడటం, సాంకేతిక పరిజ్ఞనం ఉపయోగించడం, క్షేత్రస్థాయిలో రైతుల సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కార మార్గాలు తెలుపడం, వ్యవసాయ పథకాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే అమిలినేని తెలిపారు.

సిట్ వద్దు.. సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరగాలి

- మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి

అనంతపురం సిటీ, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న విశ్వేశ్వర్‌రెడ్డి

రాష్ట్రప్రభుత్వం తిరుమల లడ్డు వివాదంపై ఏర్పాటు చేసిన సిట్ వద్దని సుప్రీం కోర్టు పర్యవేక్షణలో విచారణ జరిపించాలని మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. జిల్లా వైసీపీ కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తిరుమల లడ్డు వ్యవహారంలో చంద్రబాబునాయుడు బాధ్యతాయుతంగా మాట్లాడారని ఆరోపించారు. కేవలం తిరుమల వెంకటేశ్వరస్వామిపై ఉన్న భక్తి భావంతో చంద్రబాబునాయుడు లడ్డు వ్యవహారంతో ఆరోపణలు చేయలేదని, రాజకీయ లబ్ది కోసం చేసే ప్రయత్నంలోని భాగంగా కుట్రతో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారన్నారు. ప్రజాధరణ కలిగిన వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్ఆర్‌సిపిని హిందూ వ్యతిరేక పార్టీగా ముద్రవేసే ప్రయత్నంలో భాగంగానే నిరాధరణ ఆరోపణలు చేశారని, ఆయన ఆరోపించారు. చంద్రబాబు వ్యాఖ్యలు రాజకీయ తుఫానుగా మారాయని, రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఆరోపణలు చేయడం దురదృష్టకరమన్నారు. చంద్రబాబు చేసిన ఆరోపణలను ప్రజలు ఎవరూ నమ్మేపరిస్థితి లేదని అందుకు నిదర్శనం తిరుమలలో నేటికీ లడ్డుల డిమాండ్ తగ్గక పోవడమేనన్నారు. అతేకాకుండా చంద్రబాబు చేసిన ఆరోపణలను సుబ్రహ్మణ్యం స్వామి వంటి ప్రముఖులు కూడా విశ్వసించడం లేదని, సమగ్ర దర్యాప్తు జరిపించాలని, ఇప్పటికే సుప్రీం కోర్టులో పిల్ కూడా వేశారని పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎంతో విశిష్టత కలిగిన తిరుమల వెంకటేశ్వరస్వామి ప్రసాదంపై చంద్రబాబు చేసిన ఆరోపణలు అవాస్తవాలని ఆయన పేర్కొన్నారు. సిట్ దర్యాప్తుతో కేవలం ప్రతిపక్ష రాజకీయ పార్టీపై నింధవేయడం, ప్రతిపక్ష పార్టీ నేతలపై కక్ష తీర్చుకునేందుకో సిట్ దోహదపడుతుందని తప్పా వాస్తవాలు వెలుగు చూడవన్నారు. ప్రజల మనోభావాలను గుర్తించి సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కేంద్ర దర్యాప్తు చేపట్టాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

రాష్ట్ర పట్టణ, ఆర్థిక మౌళిక వసతుల కల్పన కార్పోరేషన్ సభ్యులుగా కాలేనాయక్

పుట్టపర్తి, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

కాలేనాయక్

పుట్టపర్తినియోజకవర్గ పరిదిలోని అమడగూరు మండలం, మలకవారిపల్లి తాండాకు చెందిన ఎస్‌టి వర్గీయుడు, ఉద్యమ కారుడు అయిన కాలేనాయక్‌ను రాష్ట్ర పట్టణ, ఆర్థిక మౌళిక వసతుల కల్పన కార్పోరేషన్ సభ్యులుగా ఎంపిక చేసినట్లు ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేశారు. మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు ఉత్తర్వులు వెలువడినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా తనను ఎంపిక చేసిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రాష్ట్ర టిడిపి అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావులతో పాటు, ఇందుకు ప్రత్యేక చొరవ చూపిన పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి, మాజీ మంత్రి డా.పల్లె రఘునాథ్ రెడ్డిలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

నేడు ఎమ్మెల్యే పరిటాల సునీత సికెపల్లి మండల పర్యటన

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

చెన్నేకొత్తపల్లి మండలంలోని పలు గ్రామాలను ఈ నెల 25న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాలసునీత పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ ముత్యాలరెడ్డి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఇందులో భాగంగా మండలంలోని ప్యాదిండి గ్రామంలో 10గంటలకు ఇది మంచిప్రభుత్వం కార్యక్రమం ప్రారంభమవుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పరిటాల సునీత హాజరవుతారన్నారు. అనంతరం ఎన్ఎస్‌గేటు, చెన్నేకొత్తపల్లి, హరియాన్ చెరువు, గ్రామాలలో జరగనున్న ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాలలో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా గ్రామాలలోని సమస్యలు తెలుసుకొని వాటి పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటారని తెలిపారు. పలు అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామాలలో సిసి రోడ్ల పనులు ప్రారంభిస్తారన్నారు. ఎమ్మెల్యే పాల్గొనే కార్యక్రమాలకు మండలంలోని అన్ని శాఖల అధికారులు అలాగే పార్టీ నాయకులు తప్పనిసరిగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించిన వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

ధర్మవరం మండలం గొట్లూరు, నాగలూరు గ్రామాలోల పొలం పిలుస్తోంది కార్యక్రమం సహాయ వ్యవసాయ సంచాలకులు కృష్ణయ్య మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్లూరు గ్రామానికి చెందిన చెన్నప్ప రైతు పొలాన్ని సందర్శించి వేరుశనగ, కంది పంటలను వ్యవసాయ అధికారులు పరిశీలించారు. అదును బట్టి ఏ పంటకు ఏ సమయంలో వేయాలని అలా చేయడం వల్ల పంటలు అధిక దిగుబడులు ఎలా పొందవచ్చు అన్న అంశాన్ని రైతులకు అధికారులువివరించారు. వేరుశనగ పూతదశలో ఎకరాకు నాలుగుబస్తాలు జిప్సంవేసుకోవాలని అలాగే కంది పంటలో పూత దశలో పురుగునివారణకోసం ఇమామెక్టిన్‌బెంజోయేట్ అనే మందును లీటరునీటికి ఒకగ్రాము పిచికారిచేసుకోవాలని రైతులకు సూచించారు. ఈ క్రమంలో భాగంగానే సూర్యనారాయణ రైతుకుచెందిన వరి పొలాలను పరిశీలించి ఆకు ముడత నివారణకు క్లోరిపైరీఫోస్ 2ఎంఎల్‌లీటరుకు పిచికారిచేసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో గ్రామాల రైతులతోపాటు రైతుశిక్షణకేంద్రం ఏడిఏపద్మావతి, సెరికల్చర్‌ఆఫీసర్‌దామోదర్‌రెడ్డి, మండల వ్యవసాయ అధికారిముస్తఫా, ఏఈఓఅశ్విని,ఎంపిఈఓనాగార్జున, శశి పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం చంద్రన్నకు రెండు కళ్ళు

కొత్తచెరువు, సెప్టెంబర్ 24, ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

అభివృద్ధి, సంక్షేమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రెండు కళ్ళు అన్ని పుట్టపర్తి శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి వ్యాఖ్యానించారు. మంగళవారం మీర్జాపురం గ్రామంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వారికి ఘనంగా స్వాగతం పలికారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, అనుభవం లేని వ్యక్తి రాష్ట్రాన్ని పరిపాలిస్తే సర్వ నాశనం చేస్తాడనడానికి గత 5 యేళ్ళ జగన్‌పాలనే నిదర్శనమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే గ్రామాల్లో అభివృద్ధి పురోగతి కనిపిస్తోందన్నారు. వరదల్లో స్వయంగాముఖ్యమంత్రి వరదబాధితుల కోసం రంగంరలోకి దిగి వరదబాధితులకు అండగా నిలిచారని కొనియాడారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ, త్వరలోనే సబ్సిడీ డ్రిప్ అందిస్తామని, 193 చెరువులకు కృష్ణ జలాలు అందించేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తామన్నారు. అనంతరం విజయవాడ వరద బాధితుల సహాయార్థం గ్రామస్తులు రూ.2 లక్షలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డిలకు అందించారు. దీంతో గ్రామస్తులను ఎమ్మెల్యే, మాజీ మంత్రులు ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం మీర్జాపురం గ్రామంలో జయశంకర్ రెడ్డి ఇంటి నుండి ఎస్‌సి కాలనీ వరకు మంజూరైన రూ.13.20 లక్షల సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ కార్య క్రమంలో తహశీల్దార్ నీలకంఠా రెడ్డి, ఎంపిడిఓ బారాన్ సాహెబ్, సిఐ ఇందిర, వ్యవసాయాధికారి నటరాజ్, మండల పిఆర్‌డబ్ల్యూఎస్ విద్యుత్ ఇరిగేషన్, విద్య, వైద్యం,వ్యవసాయ ఇతర శాఖల అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

పౌష్టికాహార వారోత్సవాలు : మీర్జాపురం గ్రామంలో మంగలవారం ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన పౌష్టికాహార వారోత్సవాల కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలకు మంచి పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని సూచించారు. అక్కడే ఉన్నముగ్గురు గర్భిణీస్త్రీలకు పసుపుకుంమతో శ్రీమంతం నిర్వహించి, కొంత ఆర్థికసాయం అందజేశారు.

గర్భిణీలకు శ్రీమంతం నిర్వహిస్తున్న దృశ్యం

గుత్తి ప్రజానీకం ఆదరించారు.. అభివృద్ధి చేసి చూపిస్తా - ఎమ్మెల్యే

మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాం

గుత్తి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

శాసనసభ ఎన్నికల్లో కేవలం 30 రోజుల వ్యవధిలోనే తనను ఎమ్మెల్యేగా గెపించారని, ప్రత్యేకించి గుత్తి ప్రజానీకం తనను ఎంతగానో ఆదరించారని ఇచ్చిన హామీల మేరకు అభివృద్ధి పథాన నడిపిస్తానని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం స్పష్టం చేశారు. ప్రజలకు తాగునీరు. రైతులకు సాగునీరు, పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో మౌళిక వసతులకు చిత్తశుద్ధితో కట్టుబడి వున్నానన్నారు. స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం మేరకు 22వార్డులో ఇంటింటా తిరిగి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పథకాలను వివరించారు. అనంతరం స్థానిక ఆర్‌అండ్‌బి అతిథిగృహం ఆవరణలో టిడిపి జిల్లా అధ్యక్షులు వెంకటశివుడుయాదవ్, గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో జరిగిన బహిరంగసభలో ఆయన మాట్లాడారు. జగన్ పుణ్యమా అని రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో వున్నప్పటికి కూటమి ఇచ్చినహామీలు అమలు పరిచేందుకు ముఖ్యమంత్రి